# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 3 ❖ January 2022



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

***Chowdary 'Charlie' Yalamanchili, President***

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com
(281) 444-1585 Phone • (832) 415-0333 Fax
4420 Cypress Creek Parkway • Houston, TX 77068

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

**Volume-29 Issue-3**
**January 2022**

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA







పుట్టగుంట వీరభద్రరావు సేవలు చిరస్మరణీయం 16

మూడు చక్రాల స్కూటర్ల, లాప్‌టాప్‌ల బహూకరణ 18



ఎన్నారైల తల్లిదండ్రులతో తానా అధ్యక్షుని సమావేశం 28





తానా మెగా ఐ క్యాంపులు 22



తానా కళాశాల అభినందన కార్యక్రమం 38

పింగళి వెంకయ్య శతజయంతి 30



సిరివెన్నెలకు తెలుగు సంఘాల నివాళి 48





Food Drive Programs 40-42


## ఇంకా...


| | |
|---|---|
| Editorial ... | 05 |
| TANA President's Message ... | 06 |
| TANA Executive Committee ... | 08 |
| TANA Regional Coordinators ... | 09 |
| TANA Board of Directors ... | 10 |
| TANA Foundation ... | 11 |
| TANA Foundation Donation Form ... | 12 |
| TANA Foundation Chairman's Message... | 15 |
| బాలవికాస కేంద్రాల ట్రైనర్లకి స్కాలర్‌షిప్స్ ... | 20 |
| చెవిటి, మూగ విద్యార్థులకు తానా సహాయం ... | 21 |
| దుప్పట్లు, పండ్లు, ఆక్సిజన్ కాన్సంట్రేషన్స్ పంపిణీ... | 24 |
| ASU Machines Distribution ... | 25 |
| తానా ఫౌండేషన్ ఆరుణ్య ప్రాజెక్ట్ ... | 26 |
| TANA Dirrerently abled Wheelchair Cricket Cup ... | 26 |
| Mid-Atlantic Backpack Distribution ... | 32 |
| సంవత్సరాంతంలో టాక్స్ వెబినార్ ... | 33 |
| TANA Applied Artificial Intelligence Bootcamp ... | 34 |
| Donation to Family Place ... | 35 |
| Online Learning Sessions ... | 36 |
| కథ 2020 ఆవిష్కరణ ... | 44 |
| పుస్తక సమీక్ష - అతడే ఒక సముద్రం ... | 46 |
| వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి మంచుపల్లకీ-3 ... | 50 |
| తెలుగు సినిమా 2021-పడి లేచిన కెరటం ... | 56 |
| కొసరి పాటల కొసరాజు - చంద్రహాస్ | 60 |
| 2022లో మెరుపు కలలు - శ్రీ అట్లూరి & జలపతి ... | 70 |





# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు!

దాదాపు నాలుగేళ్ల క్రితం తానాపత్రిక సంపాదకుడిగా ప్రయాణం మొదలుపెట్టాను.

ఉద్యోగరీత్యా, మిగతా అభిరుచుల వలనా ఎంతోకాలం ఉండలేనన్న ఊగిసలాటతోనే ఈ ప్రయాణం మొదలుపెట్టాను. ఒక సాహిత్యపత్రిక నిర్వహించడానికీ, సంస్థల తరపున పత్రిక నిర్వహించడానికి వ్యత్యాసం కొట్టచ్చినట్లు కనిపిస్తుంది. ఏ పాళ్లల్లో సాహిత్యం ఉండాలీ, ఏ తరహా అంశాలు ఉండాలీ అన్నది ఖచ్చితంగా చెప్పడం కష్టమే. తానాపత్రిక సాహిత్యపత్రికలా అయ్యిందన్న విమర్శల్లాంటి పొగడ్తలు కూడా అందుకున్నాను. ఎలాగూ వెబ్‌పత్రికే కదా, ఇంకో రెండు ఆర్టికల్స్ వేస్తే మీ సొమ్మేం పోయిందన్న వారూ వున్నారు.

ఒక కథా, అప్పుడప్పుడు పుస్తక పరిచయాలతో మా ఈ సాహిత్య ప్రయాణం చూస్తూండగానే నాలుగేళ్లు సాగింది. ఇన్నాళ్లు ఈ పయనం సాగుతుందని ఊహించలేదు. ఎప్పుడైనా ఆగిపోవచ్చున్నట్లుగానే తడబడుతూనే అడుగులేశాను.

సినిమా విశేషాలతో ఒక శీర్షికా, ఒక కథా, ఇలా ఒకటి రెండు అనుకున్నాను. ఆ సందర్భంలో ఆర్ జే శ్రీ యూరోప్ అంతా బైక్‌మీద తిరిగాను అంటే అతని చేత 'యూరోలాగ్ ' రాయించాను. దాదాపు ఏణ్ణర్థం నడించిందది.

అప్పుడే విజయ చంద్రహాస్‌తో సినిమా పాటల చర్చ సందర్భంలో కొసరాజు ప్రస్తావన వచ్చింది. కొసరాజు పాటల గురించి రాయమని అడిగితే అతనూ సరేనన్నాడు. ఇలా రెండు శీర్షికలు కుదిరాయి. నాలుగేళ్లుగా చంద్రహాస్ నాకు తోడుగా వున్నాడు. కొసరాజు పాటలమీద సమగ్రమైన కృషి చేశాడు. ఒక రీసెర్చ్ తరహాలో శ్రద్ధతో చేసిన పనది. ఈ నెలతో కొసరాజు పాటల శీర్షిక ముగుస్తుంది. విజయ చంద్రహాస్‌కి కృతజ్ఞుణ్ణి.

గత రెండేళ్లుగా సినిమా దర్శకుడు వంశీ 'పొలమారిన జ్ఞాపకాలు' కూడ పత్రిక్కి కొత్తదనం తీసుకొచ్చింది. బెరుగ్గా అడగ్గానే, తప్పకుండా వేసుకోండని భుజం తట్టిన వంశీగారికీ కృతజ్ఞతలు.

ప్రతీనెలా క్రమం తప్పకుండా సినిమా కబుర్లు అందజేసే శ్రీ అట్లూరి, జలపతి ద్వయానికీ ధన్యవాదాలు.

నెలాఖరు వచ్చేసరికి కాబూలీవాడిలా అందరి వెంటపడినా, నా మీద అభిమానంతో, వీళ్లందరూ ప్రేమతో ఒక చెయ్యేసి ఈ బండి లాగించారు.

మా ప్రయాణానికి రంగుల హంగులు అందించిన సీతగారు లేకుండా ఇన్నాళ్లు సాగేది కాదన్నది వాస్తవం. పత్రిక్కి మెరుగులుదిద్దీ, రంగులద్దీ విన్నూత్నంగా కొట్టచ్చినట్లు కనిపించే పత్రిక ముఖచిత్రాలు అందించిన సీతగారికి కృతజ్ఞతలు అన్నది చాలా చిన్నమాట. క్రమం తప్పకుండా పత్రిక రావడానికి వారే కారణం.

పత్రిక్కి ఏదైనా సాహిత్యావసరాలొస్తే పెద్ద దిక్కు కథా నవీన్, నాకున్న పెద్ద హెల్ప్ బటన్. క్షణాల్లో సమస్య తీరిపోతుంది. థాంక్యూ నవీన్‌జీ.

ఇలా వీళ్లందరూ కలిసి నా పని సులభం చేసేసారు. నాలుగేళ్లుగా నేను చేసిందేదీ లేదు. గొప్పవారి పక్కన నిలుచుంటే చాలు. వాళ్లే లాక్కెళతారు. ఇంత కాలం నే చేసిందదే!

ఇదంతా టిక్కట్టులేని స్వచ్ఛంద సాహితీప్రయాణం. నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు.

ఇన్నాళ్లూ నాకు సహకరించిన రవి పొట్లూరి, ప్రశాంత్, బిళహణ్‌లకి ధన్యవాదాలు.

పత్రిక చదివి తమదైన అభిప్రాయాలూ, మెచ్చుకోళ్లూ అందించిన పాఠకులకీ కృతజ్ఞతలు.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం





## President's Message

**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక కార్యవర్గానికీ, సభ్యులకీ అందరికీ నూతన సంవత్సర, శుభాకాంక్షలు!

తెలుగువారికి సంక్రాంతి పెద్ద పండగ. మీ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు!

గత ఆరు నెలలుగా ఎన్నో కార్యక్రమాలు, రోజుకొకటి చొప్పున చేస్తున్నాము.

ముఖ్యంగా తానాకి మూల స్థంభాలైన తానా ఫౌండేషన్, తానా టీమ్ స్క్వేర్, తానా కేర్స్, తెలుగుభాష వికాసానికి ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా చేశాము. సమ్మర్ వర్క్‌షాప్స్, యోగా, మెడిటేషన్, పిల్లలకి SAT క్లాసెస్ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశాము.

ఇంకా హైకింగ్ ఈవెంట్స్, ఫిజికల్ ఫిట్‌నెస్ మీద సెమినార్లు వంటి కార్యక్రమాలు చేస్తున్నాము. ప్రముఖ డాక్టర్ల చేత కార్డియాక్ కేర్, డయాబెటిక్ కేర్ వంటివి చేస్తున్నాము.

స్త్రీల కోసం వుమన్ ఎంపవర్‌మెంట్‌కి సంబంధించిన వర్క్‌షాప్స్ చేశాము.

ఈమధ్య నేను ఇండియా వెళ్ళినప్పుడు అక్కడ అనేక కార్యక్రమాలలో పాల్గొన్నాను. తిరుపతిలోని *SV Univeristy*, పద్మావతీ మహిళా యూనివర్శిటీ విద్యార్థులని కలిశాను. అలాగే విజయవాడ సిద్ధార్థ ఎకాడమీ విద్యార్థులనీ, గుంటూరులో విజ్ఞాన్, వైజాగ్‌లో గీతం యూనివర్శిటీ విద్యార్థులనీ, అధ్యాపకులనీ కలిశాను. అమెరికాలో ఉండే ఉపాధి కల్పన, విద్యా పద్ధతులూ, అవకాశాల గురించీ చర్చించాము. ఎం.ఎస్ చేయడానికి వచ్చే విద్యార్థులని కలిసి అమెరికాలో ఉండే సాధకబాధకాల గురించి కూలంకషంగా చర్చించాము. రాబోయే సంవత్సరాల్లో ప్రతీ యూనివర్శిటీతో అనుసంధానం చేసుకుంటూ ప్రముఖులతో అంటే *Subject matter experts*తో విద్యార్థులకి సెమినార్లు నిర్వహించాలని ప్రయత్నం చేస్తున్నాము.

ముఖ్యంగా తానా ఫౌండేషన్ ద్వారా తానా అన్నపూర్ణ, తానా కేన్సర్ కేర్, తానా ఐ కేర్ వంటి ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నాము. వీటన్నింటికీ విశేష స్పందన లభిస్తోంది. దివ్యాంగులకి ల్యాప్‌ట్యాపులు, సైకిళ్లూ, స్కాలర్‌షిప్స్ వంటివి అందజేశాము. విజయవాడలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించాము.

తానా ప్రపంచ సాహిత్య వేదిక ద్వారా కవులూ, కళాకారులతో నెలనెలా ఒక విశేషమైన సాహిత్య కార్యక్రమాన్ని ప్రముఖులతో నిర్వహిస్తున్నాము. వీటికి విపరీతమైన స్పందనా, ఆదరణా ఉంది. తానా సాంస్కృతిక సిరులు పేరున ప్రతి నెలా రెండవ శనివారం సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

తానా కళాశాల ద్వారా పద్మావతి విశ్వవిద్యాలయంతో కలిసి కొన్ని కొత్త కోర్సులు నిర్వహించడానికి *MOU* కుదుర్చుకున్నాము. సంగీతమూ, నాట్యమూ ప్రధాన అంశాలుగా శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు చేస్తున్నాము. గత నెలలో నేను పద్మావతీ యూనివర్శిటీ సందర్శించినప్పుడు విద్యార్థులకి *Internship* వంటివి ఎలా సమకూర్చాలి అనే అంశంపై యూనివర్శిటీ ప్రముఖులతో చర్చించాను.

తానా మెంబర్లకి *membership benifits* గురించి చర్చలూ, ప్రతిపాదనలూ జరుగుతున్నాయి. ఈ గ్లోబల్ నెట్‌వర్క్స్ వారితో కలిసి టెలీ హెల్త్ కార్యక్రమం లాంచ్ చేశాము. ప్రపంచంలో ఏ మూలనున్నా వీటిలో పాల్గొనే సదుపాయం వుంది.

తానా టీమ్ స్క్వేర్ ద్వారా ప్రతి నెల కొంతమందికి సాయం చేస్తున్నాము. అమెరికాలో వీసా గడువు ముగిసి ఇండియా వెళ్లేవారికి సహకారం అందించాము. ఇకపోతే, ఆంధ్రా తెలంగాణాలలో క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఈ మధ్యనే *Disabled Cricket Tournament* నిర్వహించి ఒక వినూత్న క్రీడా కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము.

ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు తానా అధ్యక్షునిగా ఎంతో సంతోషంగా వుంది.

ఇంకా - కోవిడ్ సందర్భంగా కొంతమంది వైద్య నిపుణులతో కలిసి వ్యాక్సినేషన్, బూస్టర్ వంటివి ఇండియాలో నిర్వహించాము. ఎంతోమందికి కోవిడ్ కిట్స్ అందచేయడం జరిగింది.

తానా సాహిత్యవేదిక ద్వారా పుస్తక మహోద్యమం క్రితం ఏడాది నిర్వహించాము. పిల్లలకి పుస్తక పఠనం మీద ఆసక్తి కలిగించాలన్న సంకల్పంతో వారికి పుస్తకాలు బహుమతిగా అందజేస్తున్నాము.

విద్యార్థులకి బ్యాక్‌ప్యాక్‌లు అందజేశాము.

అమెరికాలో క్రితం నెలలో *Food Drives* నిర్వహించాము.

ఇన్ని విశేషమైన కార్యక్రమాలు నిర్వహించాలంటే అంత సులభం కాదు. ఎంతోమంది కార్యకర్తలూ, తానా సభ్యులూ కలిసి పనిజేయడం వలనే ప్రణాళికాబద్ధంగా నిర్వహించగలుగుతున్నాము.

ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు.

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Nagamalleswara Panchumarthi**
*Appalachian*


**Srinivas Vuyyuru**
*Capital*


**Sateesh Kommana**
*DFW*


**Sunil Koganti**
*Mid-Atlantic*


**Hanumantha Cherukuri**
*Midwest*


**Pradeep Kumar Gaddam**
*New England*


**Vamsi Vasireddy**
*New Jersey*


**Dilipkumar Musunuru**
*New York*


**Srinivas Gogineni**
*North*


**Sai Bollineni**
*North Central*


**Padma Bhogavalli**
*North West*


**Ram Thota**
*Northern California*


**Ravichandra Vadlamudi**
*Ohio Valley*


**Sarit Kommineni**
*Rocky Mountains*


**Venkata Ramana Meesala**
*South East*


**Kishore Yarlagadda**
*South Central*


**Ratna Prasad Gummadi**
*South West*


**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023


**Dr. Hanumaiah Bandla**
*Chairman*


**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*


**Lakshmi Devineni**
*Treasurer*


**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*


**Srinivas Lavu**
*Director*


**Dr. Chowdary Jampala**
*Director*


**Murali Vennam**
*Director*


**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*


**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*


**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*


**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*


**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*


**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*


**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*


**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023


**Venkataramana Yarlagadda**
*Chairman*


**Sasikanth Vallepalli**
*Secretary*


**Srikanth Polavarapu**
*Treasurer*


**Ramakanth Koya**
*Trustee*


**Ravi Samineni**
*Trustee*


**Viswanath Nayunipati**
*Trustee*


**Suresh Puttagunta**
*Trustee*


**Srinivas Chand Gorrepati**
*Trustee*


**Kiran Gogineni**
*Trustee - Non Donor*


**Purushotham C Gude**
*Trustee - Non Donor*


**Vinay Maddineni**
*Trustee - Non Donor*


**Srinivas Oruganti**
*Trustee - Non Donor*


**Sumanth Ramsetti**
*Trustee*


**Vidyadhar Garapati**
*Trustee - Donor*


**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ________________________________________________________

Email Address:__________________________ Phone:__________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: _______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***


FIA HOME FOODS
we love food
Happy
Makar
Sankranti
Wishing all our Telugu NRI's in USA
A Very Happy Sankranthi
Celebrate this special season of Sankranthi with FIA Home Foods exemplary made to order festive sweets and snacks perfect for any occassion, festival or just as simple as sharing it with your loved ones.
HERE IS OUR SPECIAL WAY OF SHARING OUR LOVE ACROSS THE SEAS, A SPECIAL DISCOUNT EXCLUSIVE TO OUR TANA MEMBERS
USE COUPON CODE:
FIATANA10
Foodies In Andhra
#Luv Fia

# Vadilal
Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.



## వెంకటరమణ యార్లగడ్డ

చైర్మన్, తానా ఫౌండేషన్

**తా**నా సభ్యులకు, తెలుగు వారికి తానా ఫౌండేషన్ కార్యవర్గం తరఫున నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు.

కొత్త సంవత్సరంలో మీకు విజయం చేకూరాలని, ఆ భగవంతుని ఆశీర్వాదం మీ యందు సంపూర్ణంగా ఉండాలని కోరుకొంటున్నాము. ఆగష్టు 2021లో మా కార్యవర్గం బాధ్యతలు స్వీకరించి తానా ఫౌండేషన్ అన్నపూర్ణ, ఆరుణ్య అనే కొత్త ప్రాజెక్ట్స్ ప్రారంభించాము. గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రులలో అన్నపూర్ణ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు, HIV పేషెంట్స్‌కి పౌష్టికమైన మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నాము. దాతల స్పందన చూసి మరిన్ని ఆసుపత్రులలో ఈ కార్యక్రమం అమలుచేయడానికి కృషి చేస్తున్నాము.

అదేవిధంగా తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత పథకం ద్వారా స్కాలర్‌షిప్పులు, ఆదరణ పథకం ద్వారా కంప్యూటర్స్, వికలాంగులకు త్రిచక్ర వాహనములు, స్కూల్ బెంచీలు, ఇతర సామాగ్రి, LED TVలు, దుప్పట్లు అందజేస్తున్నాము. ఐ క్యాంపులు, కాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు, స్టెమ్/ప్రిపేర్ ప్రాజెక్ట్, CPR క్యాంపులు, లైబ్రరీలులాంటి అనేక ప్రాజెక్ట్‌లు అమలుచేస్తున్నాము. ఈ ప్రాజెక్ట్స్ అమలు చేయడానికి కృషిచేస్తున్న మా ట్రస్టీస్‌కి, కోఆర్డినేటర్స్‌కి, దాతలకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

గడచిన 3 నెలలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ఫౌండేషన్ ప్రాజెక్ట్స్ కోసం దాదాపు 30 క్యాంప్‌లు నిర్వహించాము. చైర్మన్‌గా 10 క్యాంపులలో పాల్గొనే అదృష్టం నాకు కలిగింది.

తానాకి తానా ఫౌండేషన్ గుండెకాయ అయితే ఫౌండేషన్‌కి దాతలు వెన్నెముక.

ఏ సహాయం చేయాలన్నా దాతలే ముఖ్యం. నూతన సంవత్సరంలో మేము చేపట్టబోయే కార్యక్రమాలకు దాతలు తమ సహాయం అందించాలని కోరుకుంటూ సవినయంగా నమస్కరిస్తూ...

మీ

వెంకటరమణ యార్లగడ్డ

# రూ. 8 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు

## పుట్టగుంట వీరభద్రరావు సేవలు చిరస్మరణీయం

తానా ఫౌండేషన్ ట్రస్టీ మరియు తానా అన్నపూర్ణ కోఆర్డినేటర్ పుట్టగుంట సురేష్ ఆధ్వర్యం లో ఐటీఐ కళాశాల విశ్రాంత అధికారి దివంగత వీరభద్రరావు (చలమయ్య) జ్ఞాపకార్థం ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను తానా ఫౌండేషన్ అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఐటీఐ కళాశాల విశ్రాంత అధికారి దివంగత పుట్టగుంట వీరభద్రరావు (చలమయ్య) చిత్రపటానికి పూలమాలలు వేసి అతిథులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభలో తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, పుట్టగుంట వీరభద్రరావు తన చివరి శ్వాస వరకు ప్రజాహితం కోసం పాటుపడ్డారని ప్రశంసించారు. సామాజిక బాధ్యతగా వీరభద్రరావు అందించిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. తానా ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి నేటివరకు విద్య, వైద్య, సాహిత్యం, కళలు, కమ్యునికేషన్, తెలుగు భాషాభివృద్ధి వంటి బృహత్తర కార్యక్రమాలకు రూ. 200 కోట్ల మేర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.





విదేశాలలో నివసిస్తున్న తెలుగువారికి ముఖ్యంగా అమెరికాలోని ప్రవాసాంధ్రులకు తానా ఫౌండేషన్ కొండంత అండగా నిలుస్తోందని, సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.

దివంగత పుట్టగుంట వీరభద్రరావు జ్ఞాపకార్థం ఐటీఐ కళాశాల ప్రాంగణంలో రూ. 8 లక్షలు విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా కాలేజీ ప్రాంగణంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. 400 మంది విద్యార్థులకు సీపీఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యూరు లోని ప్రాథమిక వైద్యశాలకు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను బహూకరించారు. 20 మంది పేద





విద్యార్థులకు ఉపకార వేతనాలు, 100 మంది మహిళలకు చీరలు, రగ్గులు పంపిణీ చేశారు. ప్రాంగణంలోని తానా వనంలో వివిధ రకాల మొక్కలు నాటారు.

పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు వెంకట్‌ను శాలువ కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు.





ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధి, శిక్షణశాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి. రమణ, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జి. హరి ధర్మేంద్ర, ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్, తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్ రాజా కసుకుర్తి, హరేరామ హరేకృష్ణ మూమెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ విలాస విగ్రహదాస, డా॥ ఓ.కె. మూర్తి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. నగరానికి చెందిన పలువురు పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. ❀

# ఖమ్మంలో మూడు చక్రాల స్కూటర్, లాప్టాప్, ఆర్థిక సహాయం అందచేత

తానా ఫౌండేషన్ మరియు సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ శ్రీ గౌతమ్ మరియు తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, సామినేని ఫౌండేషన్ నిర్వాహకులు సామినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ఇద్దరు వికలాంగులకు రూ. 1,60,00 విలువైన మూడు చక్రాల స్కూటర్, నిరుపేద విద్యార్థులకు లాప్‌టాప్, అనాథ నిరుపేద విద్యార్థినికి రూ. 10,000 ఆర్థిక సహాయం ఫౌండేషన్ తరుపున అందచేసారు.









ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేదరమెట్ల స్వరూపారాణి, DNF ప్రెసిడెంట్ బోనాల రామక్రిష్ణ, తానా ఫౌండేషన్ ఇండియా ట్రస్టీ ప్రసుమర్తి రంగారావు, బండి నాగేశ్వరరావు, బి.సి.యూత్ రాకేశ్ దత్తా, విజయ భాస్కర్, RMP పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి, ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, ట్రస్టీ రవి సామినేని గార్లకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# వికలాంగురాలికి మూడు చక్రాల స్కూటర్ బహూకరణ

తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగు రాలు ఫౌజియాకు మూడు చక్రాల స్కూటర్‌ను ఇచ్చారు.

స్కూటరు దాతలయిన నరేన్ కొడాలి, రాజా కసుకుర్తి, మహమూద్ షఫీకుల్ బాదరీ, విక్రమ్ ప్రభల, సురేష్ పుట్టగుంట, సొహైల్ మహమద్, సుధాకర్ గణపతి, ఫైజుర్ రహ్మాన్, ఆయేషాలకు కృతజ్ఞతలు.



# నిరుపేద విద్యార్థులకు లాప్‌టాప్‌ల బహూకరణ

తిరువూరు వాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనలియర్ ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థి వెలమాటి నాగభరత్‌కు తానా ఫౌండేషన్ ట్రస్టీ సామినేని రవి చేతుల మీదగా రూ. 50 వేలు విలువైన లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సామినేని రవి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేద విద్యార్థులకు, మెరిట్ విద్యార్థులకు తానా ద్వారా లాప్‌టాప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కిలారు ముద్దుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





విజయవాడ సిదార్థ మెడికల్ కాలేజీ నిరుపేద విద్యార్థిని పావులూరి కీర్తికి లాప్టాప్ దాత భార్గవ్ కిలారు, పృథ్వి చేకూరి సహాయంతో షర్మిల సామినేని, రవి సామినేని, వెంకట్ అమరనేని, నిలయ అమరనేని చేతుల మీదుగా విజయవాడలో అందచేయటం జరిగింది.

విజయవాడ ఖాజ ఇంజనీరింగ్ కాలేజీ నిరుపేద విద్యార్థి నాగళ్ల శివకు దాత రవి, షర్మిల సామినేని సహాయంతో రూ. 10,000 లు రవి సామినేని చేతుల మీదుగా అందచేయటం జరిగింది.

# బాలవికాస కేంద్రాల ట్రైనర్లకి స్కాలర్‌షిప్స్ పంపిణీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా శ్రీకాకుళం జిల్లాకు పేరు. జిల్లాలో రాజాం నియోజక వర్గ పరిధిలో 1 నుంచి 6వ తరగతి వరకు చదువుతున్న పేద పిల్లలకు విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందివ్వాలని బాలవికాస కేంద్రాలు ప్రారంభించింది తానా ఫౌండేషన్. ఇప్పుడు వాటిలో 10వ తరగతి వరకు శిక్షణ ఇస్తున్నారు.






శిక్షణ పొందిన సేవాగుణం కలిగిన విద్యార్థులను ట్రైనర్లుగా మార్చి వారి ఆధ్వర్యంలో, పర్యవేక్షణలో ఈ బాలవికాస కేంద్రాలను నడుపుతున్నారు. బాలవికాస కేంద్రాలలో 15 మంది ట్రైనర్లకి రూ. 10000 వారి చదువు కొరకు రాజా కసుకుర్తి సమకూర్చిన స్కాలర్‌షిప్స్ అందించటం జరిగింది. తానా అద్యక్షులు లావు అంజయ చౌదరి మరియు నగర ప్రముఖుల చేతుల మీదుగా స్కాలర్‌షిప్స్ అందించినారు.





# చెవిటి,మూగ విద్యార్థులకు తానా సహాయం

రత్నంపేటలో ఉన్న ప్రియదర్శిని చెవిటి,మూగ ఆశ్రమ పాఠశాలలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సేవా కార్యక్రమాలు చేపట్టింది. తానా లైబ్రరీస్ కో ఆర్డినేటర్ సతీష్ చుండ్రు ఆధ్వర్యంలో బధిర విద్యార్థులకు చాపలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు చాపలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అంజయ్య చౌదరి మాట్లాడుతూ బధిర విద్యార్థుల మధ్య తానుండి సేవా కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందని, తానా ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు.

గన్ని కృష్ణ మాట్లాడుతూ తానా ద్వారా గతంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, కరోనాలో మంచి సేవలు అందించారని పేర్కొన్నారు. చుండ్రు సతీష్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్‌కుమార్, తానా ప్రతినిధులు జనార్ధన్ నిమ్మలపూడి, రాజా కసుకుర్తి, శశాంక్ యార్లగడ్డ, నగర ప్రముఖులు కంటిపూడి శ్రీనివాస్, ఉప్పలూరి జానకిరామయ్య,బుడ్డిగ రాధ, మొల్లి చిన్నియాదవ్, సెనివాడ అర్జున్, వానపల్లి శ్రీనివాస్, జి. కొండబాబు, కెవి శ్రీనివాస్, కవులూరి వెంకట్రావు, సంసాని





ప్రసాద్, కంచిపాటి గోవింద్, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, మొండి సత్యనారాయణ, పెదగాడ సూరాచార్యులు, దొంతుమళ్ల వీర్రాజు, గొరసా అప్పలకొండ, పందాడి రాజు, కాసా వినయ్ తదితరులు పాల్గొన్నారు. తమ పాఠశాలలో తరచుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గన్ని కృష్ణ, చుండ్రు సతీష్‌కి ప్రియదర్శిని ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు స్వప్న కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవంతంగా తానా మెగా ఐ క్యాంపులు

## సర్వేంద్రియానం నయనం ప్రధానం

### రేమల్లె, కృష్ణా జిల్లా

కృష్ణాజిల్లా రేమల్లె గ్రామంలో తానా మరియు రోటరీ హాస్పిటల్ విజయవాడ వారు సంయుక్తంగా డిసెంబర్ నాలుగో తేదీ మెగా ఐ క్యాంపు నిర్వహించారు. సుమారు నాలుగు వందల పైగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లు పంచారు.

రేమల్లె గ్రామానికి కరోనా బాధితుల చికిత్సకి రాజా కసుకుర్తి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ చేతుల మీదుగా తానా ఫౌండేషన్ తరపున అందించారు.

తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి నేతృత్వంలో చేస్తున్న సేవలను గ్రామస్తులు కొనియాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తిలను రేమల్లె గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ మెగా ఐ క్యాంపు కార్యక్రమాన్ని తానా కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి స్పాన్సర్ చేయడం జరిగింది.

ఈకార్యక్రమానికి రేమల్లే గ్రామ వాస్తవ్యులు కలపాల సూర్యనారాయణ, తానా ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తమ చౌదరి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.










# గుడ్లవల్లేరు కృష్ణా జిల్లా

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు గ్రామంలో తానా ఫౌండేషన్, కృష్ణా మిల్క్ యూనియన్ మరియు రోటరీ హాస్పిటల్ వారు డిసెంబర్ 18వ తేదీన తానా మెగా ఐ క్యాంపు నిర్వహించడం జరిగింది. సుమారు 600 మందికి పైగా రైతులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లు పంచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, తానా ఫౌండేషన్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శశాంక్, పాలకవర్గ సభ్యులు యేర్నేని సీతాదేవి, వి.బి.కె.వి. సుబ్బారావు, అర్జా వెంకట నగేష్, జి.ఎం.పి. & ఐ అనిల్ కుమార్, మేనేజర్ సత్యనారాయణ, సూపర్‌వైజర్స్, పాడి రైతులు పాల్గొన్నారు.



కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ తానా ద్వారా తానా అధ్యక్షులు లావు అంజయ చౌదరి తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ నేతృత్వంలో రాజా కనుకుర్తి చేస్తున్న సేవలను కొనియాడారు.



# చలి దుప్పట్లు, పండ్లు, ఆక్సిజన్ కాన్‌సంట్రేటర్స్ పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్ రాజా కసుకుర్తి సౌజన్యంతో తణుకు మాజీ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకులోని సంధ్యాజ్యోతి వృద్ధ జనాశ్రమం వృద్ధులకు మరియు రామశింగారం గ్రామం నందు వృద్ధులకు రాజా కసుకుర్తి సమకూర్చిన చలి దుప్పట్లు, పండ్లు, ఆక్సీజన్ కన్సన్ట్రేటర్స్ పంపిణీ చేశారు.




## సంధ్యాజ్యోతి వృద్ధాశ్రమం, తణుకు



ఈ సందర్భంగా తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి మాట్లాడుతూ పేదలకు, వృద్ధులకు సేవ చేయడంలో తానా ఫౌండేషన్ ఎప్పుడు ముందుం టుందని చెప్పారు. సమాజానికి మార్గదర్శనం చేసిన వృద్ధులను గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు.

తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ జనార్ధన్ నిమ్మల పూడి సంధ్యాజ్యోతి వృద్ధ జనాశ్రమంకు రూ. 50,000 ఆర్థిక సహాయం ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో తణుకు మాజీ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, తణుకు పట్టణ తెదేపా అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, తానా కమిటీ మెంబర్ చుండ్రు సతీష్, బసవ రామకృష్ణ, జయంతి ఖానరాజు, సంధ్యాజ్యోతి వృద్ధాశ్రమం ప్రెసిడెంట్ దొమ్మేటి వింధ్య తెలుగుదేశం తణుకు నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పుస్తక మహోద్యమంలో భాగంగా తానా కార్యవర్గ సభ్యులు పుస్తకాలు బహుమతిగా అందించారు.

## రామశింగారం గ్రామం

దెందులూరు మాజీ శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజా కసుకుర్తి



సమకూర్చిన చలి దుప్పట్లు, పండ్లు, ఆక్సీజన్ కన్సన్ట్రేటర్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేదలకు, వృద్ధులకు సేవ చేయడంలో తానా ఎప్పుడు ముందు ఉంటుందని, తెలుగు ప్రజలకు సేవ చెయటానికి తానా ప్రెసిడెంట్ లావు అంజయ్య చౌదరి మరియు ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణల నాయకత్వంలో ఎన్నో సేవా కార్యక్రమాలని అమలు చేస్తున్నారు అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రామసింగవరం గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ❀



## Distribution of 22 ASU Machines to Pochampalli Weavers

In order to support Pochampalli weaver's families TANA Foundation working with Telangana Government to donate and distribute ASU Machines to needy weavers. TANA Foundation distributed 22 ASU machines to needy Pochampalli weavers in Bachannapalli village, Janagama District, Telangana. Chintakunta Mallesam garu appreciated support from Project Coordinator Raja Kasukurthi and Raja Kasukurthi helped lot of weaver's families through TANA during Covid Pandemic times.

Telangana Pochampalli weaver's families appreciated TANA Foundation support and thanked TANA President Anjaiah Chowdary Lavu Garu, Foundation Chairman Venkata Ramana Yarlagadda Garu, Sasikanth Vallepalli Garu and Srikanth Polavarapu Garu for your continued support. ❀







# తానా ఫౌండేషన్ ఆరుణ్య ప్రాజెక్ట్

తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామినేని ఫౌండేషన్ దాతృత్వంతో ఖమ్మం జిల్లా మాటూరుపేట గ్రామంలో డిసెంబర్ 13న మొదటి క్యాంపు విజయవంతంగా నిర్వహింపబడినది. దీనిలో 120 మందికి మించి వైద్య పరీక్షలు నిర్వహింపబడినవి. వీరిలో శస్త్రచికిత్స అవసరమైన వారికి ప్రభుత్వ పథకాల ద్వారా ఆపరేషన్స్ చేయబడును. ఈ క్యాంపు నిర్వహించుటకు తోడ్పడిన శ్రీ సామినేని నాగేశ్వరరావు (చైర్మన్- సామినేని ట్రస్ట్), ఫౌండేషన్ ట్రస్టీ సామినేని రవి, డా॥ యార్లగడ్డ సుబ్బారాయుడు, ఆయన సిబ్బందికి, గ్రామ పెద్దలకు, వాలంటీర్స్‌కు ధన్యవాదాలు. ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ఫౌండేషన్ ట్రస్టీ, కోఆర్డినేటర్ ఓరుగంటి శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు. ఫౌండేషన్ రూపొందించిన ఈ నూతన ప్రాజెక్ట్‌కు అందరూ తమవంతు సహాయం అందించవలసిందిగా కోరుకొంటున్నాము.







## TANA Differently Abled Wheelchair Cricket Cup

TANA teaming up with Andhra Pradesh Wheelchair & Disabled Cricket Association (Para Boccia Association of Andhra Pradesh) to host our first ever TANA Differently Abled Wheelchair Cricket Cup in Visakhapatnam to encourage and motivate our own to reach their dreams.

Andhra Pradesh Team and Telangana Team will face off on January 06, 2022 to play in our first TANA Differently Abled Wheelchair Cricket Cup. All the players are differently abled and will be played by using their wheels. This will be a special event to encourage and to watch our own play their hearts out.




I humbly request everyone to support this first ever special program under TANA. All of your generous support will support this event and also it will encourage us to come up with new ideas to encourage our own.

# WE ARE LOOKING

## for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# ఎన్నారైల తల్లిదండ్రులతో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు సమావేశం

వివిధ దేశాల్లో స్థిరపడిన పిల్లలు, వారికి దూరంగా ఉంటున్న తల్లిదండ్రులు సుమారు 150 కుటుంబాలు స్థానిక గన్నవరం సీనియర్స్ అసిస్టెడ్ ప్లేస్‌లో నివాసం ఉంటున్నారు. వారిని కలిసి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు. ఈ సందర్భంగా వారు మెరుగైన జీవితాన్ని గడపడానికి, ఇతర ఎన్నారై తల్లిదండ్రులతో సాంఘికంగా ఉండటానికి, వారిని ఎలా మెరుగుపరచాలి, ఒకరికి ఒకరు ఎలా సహాయం పడాలి అనే విషయాల గురించి చర్చించారు. ప్రస్తుతం ఉంటున్న సీనియర్స్ అసిస్టెడ్ ప్లేస్‌లో వసతులు చాలా బాగున్నాయని అన్నారు. ఇలాంటి అపార్ట్‌మెంట్స్ ఉభయ తెలుగు రాష్ట్రాల లోని మిగిలిన నగరాలలో కూడా అవసరం ఉందన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి కుటుంబంలో విదేశాలలో స్థిరపడిన పిల్లలు ఉంటున్నారు. వారికి ఇక్కడ తల్లిదండ్రులు ఎలా ఉంటున్నారో అన్న భయం ఉంటుంది. దీంతోపాటు



మిగిలిన విషయాలలో ఎవరో ఒకరి మీద ఆధారపడవలసి వస్తుంది.

అలా కాకుండా ఇలా అన్ని వసతుల ఉన్న ప్రదేశాలు ఉన్నట్లైతే ఇటు స్వదేశంలో ఉన్న తల్లిదండ్రులు అటు విదేశాల్లో ఉన్న పిల్లలు కూడా నిర్భయంగా ఉండవచ్చు అని తెలిపారు. ఇలాంటి నిర్మాణాలకు తానా, మిగతా తెలుగు సంఘాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని తానా అధ్యక్షుడు తెలిపారు. ఇక తానా పుస్తక మహోద్యమంలో భాగంగా వివిధ రకాల పుస్తకాలు పంపిణీ చేశారు. ఉత్తర అమెరికా, తెలుగు రాష్ట్రాల్లో తానా చేస్తున్న సేవ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయి అని పెద్దలు కొనియాడారు. ఇలాగే తెలుగు సంస్థల ప్రతినిధులు స్వదేశానికి వచ్చినపుడు పెద్దవారిని కలిస్తే మాకు ధైర్యంగా పిల్లలను చూసుకున్నంత ఆనందం కలుగుతుంది అని అభిప్రాయపడ్డారు.



ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావుతో పాటు కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్ రాజా కసుకుర్తి పాల్గొన్నారు.

# FIA HOME FOODS ™®

we love food



*It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.*

*Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!*



Foodies In Andhra
#Luv Fia

TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

**www.fiahomefoods.com**





# పింగళి వెంకయ్య శతజయంతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం-తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి గుంటూరు జిల్లా మాచర్లలో నివాసముంటున్న భారతదేశ త్రివర్ణ పతాక రూపకర్త స్వర్గీయ శ్రీ పింగళి వెంకయ్యగారి కుమార్తె శ్రీమతి ఘంటసాల సీతామహాలక్ష్మీగారిని తానా సంస్థ తరపున జ్ఞాపిక, దుశ్శాలువా, పూలమాల, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేసి ఆమె ఆశీస్సులు అందుకున్నారు.

ఈ సందర్భంగా తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, "ప్రపంచంలోని వివిధ దేశాలలో ఉన్న భారతీయులందరూ మన త్రివర్ణ పతాకాన్ని వినువీధుల్లో రెపరెపలాడించి, భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను 'అజాదీ కా అమృత మహోత్సవ్' పేరుతో ఘనంగా జరుపుకోవడానికి సమాయత్తమవుతున్న ఈ తరుణంలో, భారత జాతీయపతాక రూపకల్పన జరిగి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, మన తెలుగువారి కీర్తిని దసదిశలా వ్యాప్తి జేసిన ఆ పతాక రూపకర్త కీ.శే. శ్రీ పింగళి వెంకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన వారి కుమార్తె శ్రీమతి సీతామహాలక్ష్మిగారిని ప్రత్యక్షంగా కలుసుకుని సత్కరించుకోవడం నా జీవితంలో ఒక అరుదైన అవకాశం, అదృష్టం. దీంతో తానా సంస్థ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసుకున్నట్లయ్యింది," అన్నారు.

"తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి స్వయంగా మాచర్ల వచ్చి మా నాన్న శ్రీ పింగళి వెంకయ్యగారికి నివాళులర్పించి, నన్ను సత్కరించి వారి ప్రేమాభిమానాలను చూపడం, నాకు జరిగిన ఈ సన్మానం నా తండ్రికి జరిగినట్లుగా భావిస్తున్నానని, మా కుటుంబం తరపున చౌదరి గారికి మరియు తానా సభ్యులందరికీ మా ప్రత్యేక కృతజ్ఞతలు," అన్నారు శ్రీమతి సీతామహాలక్ష్మి.



శ్రీమతి సీతామహాలక్ష్మి అంజయ్య చౌదరిని దుశ్శాలువతో సత్కరించి తన కుమారుడు జి.వి.ఎన్. నరసింహం వ్రాసిన 'శ్రీ పింగళి వెంకయ్య జీవిత చరిత్ర' పుస్తకాన్ని బహూకరించి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో తానా బోర్డు సభ్యులు జనార్ధన్ నిమ్మలపూడి, పింగళి వెంకయ్య మనుమడు జి.వి.ఎన్. నరసింహం, వారి కుటుంబ సభ్యులు, మాచర్ల లోని మీనాక్షి కంటి ఆసుపత్రి ట్రస్ట్ చైర్మన్ చిరుమామిళ్ల కృష్ణయ్య బృందం పాల్గొన్నారు.




Be a member of India's most lavish club,
Also earn assured rentals from day one to 10 years.

TS RERA No. P02400003653

Presenting the world's tallest serviced suites Tower, Hyderabad One. Standing tall with 47 floors, the tower will house world class 1928 fully furnished suites with 397 Sft & 546 Sft sizes to suit multiple requirements. It also will house an extravagant 3 Level Club, exclusive only to suite owners or residents.

SENSATION INFRACON PRIVATE LIMITED
8-2-616/1, 4th Floor, Saha Building, Road No. 11,
Near Hotel Minerva Grand, Banjara Hills,
Hyderabad, Telangana - 500034
+919949911000 / +919849066666

# TANA Mid-Atlantic Backpack Distribution

As part of continuing the tradition of giving back to the community, the TANA Mid-Atlantic team distributed 150+ backpacks at John Bartram High School, Philadelphia, PA on Dec 14th. Brian Johnson, Principal, and Jeremy Cooper, Assistant Principal thanked TANA for the support and appreciated the Mid-Atlantic team for choosing their school for this noble donation program.






Sunil Koganti, Regional Coordinator of Mid-Atlantic along with Ravi Potluri & Satish Tummala coordinated the event. Thanks to Jagadish Anumula, Kiran Kothapalli and Gopi Vagvala for attending the event. TANA Mid-Atlantic team is looking forward to organizing similar activities in the future with support from TANA Leadership and President Anjaiah Chowdary Lavu. Thanks to Raja Kasukurthi (Community Services coordinator), Paramesh Devineni (Backpack Chair), and TANA Philadelphia team for the support.



Special thanks to Rajitha Maley for coordinating the backpack program with school management and for your support and guidance. ❀






# సంవత్సరాంతంలో ఉపయుక్తంగా టాక్స్ వెబినార్




డిసెంబర్ 9న ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా టాక్స్ వెబినార్ నిర్వహించింది. లావు అంజయ్య చౌదరి అధ్యక్షతన, తానా సంయుక్త కార్యదర్శి మురళి తాళ్లూరి సమన్వయపరిచిన ఈ సెమినార్‌కు వక్త ఏజి ఫిన్ టాక్స్ అధినేత అనిల్ గ్రంధి. చిన్న చిన్న వ్యాపార సంస్థలు, రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్స్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈ సెమినార్‌లో వర్కింగ్ డే అయినప్పటికీ సుమారు 100 మందికి పైగా పాల్గొన్నారు.

ముందుగా తానా జాయింట్ సెక్రటరీ మురళి తాళ్లూరి స్వాగతోపన్యాసం చేసి ఈ సెమినార్ వక్త అనిల్ గ్రంధిని పరిచయం చేసారు. తానా ప్రధాన కార్యదర్శి సతీష్ వేమూరి తనకు అనిల్‌తో ఉన్న పరిచయాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం అనిల్ తన ప్రొఫైల్‌ని క్లుప్తంగా వివరించి వెబినార్ మెయిన్ టాపిక్స్‌లోకి వెళ్లారు.

సంవత్సరాంతంలో టాక్స్ సేవింగ్స్ కోసం ప్రణాళికలు, క్యాపిటల్ గెయిన్ టాక్స్ తగ్గించుకునే విధానాలు, అంకుల్ శామ్ ఐఆర్ఎస్‌తో ఇబ్బందులు రాకుండా లీగల్‌గా అనుసరించాల్సిన వ్యాపార సూత్రాలు, బిజినెస్ డిడక్షన్స్, పన్ను మినహాయింపులు, బుక్ కీపింగ్ తదితర అంశాలపై సుదీర్ఘంగా అనిల్ గ్రంధి వివరించి, వెబినార్‌లో పాల్గొన్నవారి సందేహాలను నివృత్తి చేసారు.

చివరిగా తానా సంయుక్త కార్యదర్శి మురళి తాళ్లూరి వక్త అనిల్‌కి, పాల్గొన్నవారికి, ఈ వెబినార్ నిర్వహణలో తనకు సహాయపడిన తానా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ❋

# TANA Applied Artificial Intelligence (AI) Bootcamp 2021

TANA in association with Deepsphere Conducted a two-day "Applied Artificial Intelligence (AI) Bootcamp on AWS" on December 18th & 19th of 2021 that received a great response and appreciation from the TANA community. Around two hundred and fifty plus (250+) learners joined and learned from this two-day live session.

The participants learned to develop enterprise grade machine learning models to solve real-world problems focusing on classification, regression, and clustering models. The participants learned both the custom development MLOPS approach and the AWS Sagemaker approach.

On December 18th at 9 AM PST, the event lead organizer, Ram Thota, TANA Regional Coordinator, Northern California, kicked off the event by welcoming all the participants to the boot camp followed by introducing the Organizing team (Ram Thota, Sateesh Vemuri, Karthik Perumal, Daya, Vamsi Vasireddy) and all other TANA Leadership. TANA President, Anjaiah Chowdhary Lavu inaugurated the First day of the boot camp. He recognized the bootcamp presenter Mr.Jothi for his service and congratulated the organizers of the event Ram Thota and the team for bringing this unique event to the TANA community. Tana Secretary, Sateesh Vemuri thanked Mr.Jothi & team and all the volunteers involved in planning this much needed TANA AI bootcamp.




Following that, Ram Thota invited Karthik to formally introduce Mr.Jothi, the Presenter of the bootcamp and his team member Durga Prasad that followed by Day 1's hand's on AI training session for almost 7 hours.There was a special guest Mr. Prasanna joined the session in the afternoon to present the industrial use cases of AI that received a great appreciation from all the attendees.

The second day of the event was kicked off with welcoming guests and all the participants. Ram Thota, TANA Regional Coordinator, Northern California welcomed TANA Executive Vice President, Niranjan Srungavarapu & BATA Advisor Vijaya Aasuri to inaugurate the Second Day session of the TANA AI Bootcamp.

Mr.Jothi before deep diving into DAY 2 classroom session, quickly shared his experiences with Telugu Community and



Thanked TANA for the opportunity. The entire two-day event was Live streamed and hundreds of TANA members participated in this hands-on AI learning session. During the session participants learned the steps and process to build machine learning models for real-world problems on the AWS Sagemaker resources including:
"Project" "Data Wrangler" "Feature Store" "Pipelines" "Experiments and Trails" "Model Registry" "Endpoints" "Compilation Jobs" "Inference Recommender Job" "Ground Truth" "Notebook"

This highly interactive session on both the days of the event witnessed a high volume of questionnaires on various topics covered during the session. Bootcamp attendees thanked DeepSphere & Mr.Jothi team for a great session and TANA for hosting such a wonderful event. They appreciated and specially thanked our TANA fabulous organizing team lead by Ram Thota for bringing this kind of wonder-full events that provide a great learning opportunity for TANA members and telugu community to empower them selves in their career advancement.




Ram Thota, TANA Regional Coordinator, Northern California on behalf of event organizers, thanked all the participants, volunteers, Bilhan Alapati, entire TANA Leadership, TANA Northern California Team, AIA Team, Virijallu for their extended support in making the event a grand success.

# Donation to Family Place

On the occasion of Christmas, TANA DFW Team in its commitment to support the local community's critical needs, went to The Family Place in Dallas on Saturday December 18th and donated $1000 to the organization.




The Family Place empowers victims of domestic violence by providing safe housing, counseling and skills that create independence for the victims.

This donation event is coordinated and attended by TANA Regional Representative Sateesh Kommana, Foundation Trustee Srikanth Polavarapu, Kalasala Chairman Rajesh Adusumilli, Youth Leadership Committee Chair Pramod Nutheti, Media Chairman Venkat Mulukuta. Our sincere thanks to all donors and the DFW TANA Team.

# Online Learning Session on Basic Web Designing for Kids

TANA conducted a Basic Web Designing for Kids webinar to encourage kids to create simple websites using their imaginary skills. This webinar was successfully done with around 550 participants and the presenter Vamshi Akula made this presentation with a lot of fun themes like gamification to the learning process for kids. Kids made simple Holiday Wish List Web pages using HTML and played with HTML to create more fun and creative websites. Children saw the results of any changes made to their code, which helped them better understand how everything works – how changes to HTML impact the layout of web pages and how CSS changes create different visual effects. To make the task enjoyable, the presenter made kids create a website about themselves, their families, hobbies, toys, etc. This way, they had fun while learning and finding out how the Internet and websites work.

Lot of parents appreciated TANA and




TANA President Mr.Anjaiah Chowdary Lavu and Community Services Coordinator Raja Kasukurthi for encouraging kids to learn creative skills and for doing more STEM programs for kids.

This webinar was initiated by Community Services Coordinator Raja Kasukurthi and coordinated by Joint Treasurer Bharath Maddineni, International Coordinator Hitesh Vadlamudi, SouthEast Regional Coordinator Venkat Meesala, Events Coordinator Srinivas Kukatla and SouthEast TANA Cares chair Rajesh Jampala.



# Webinar on Basics of Artificial Intelligence and Machine Learning for Youth

TANA conducted an online class Basics of Machine Learning: to create motivation in Children (most valuable asset of our future), aimed to increase STEM knowledge and experience in Artificial Intelligence and Machine Learning for children and young adults in the community.

Ravinder Akkaraju garu (Sr Analyst and also Coach in robotics for Roborhinos for ML) provided very valuable information in AI and ML for our next generation kids, It will help the children to widen their horizons and later on lead them to become a technology innovator.

Raja Kasukurthi (Community Services Coordinator) initiated this program and Sai Bollineni (Regional Coordinator, TANA North Central), Naga Malleswara Panchumarthi (Regional Coordinator, Applachian) coordinated this event. We are very happy to organize the event for our future generation kids and looking forward to organizing the activities for new generation kids with support from TANA Leadership and President Anjaiah Chowdary Lavu garu.




Special thanks to Ravinder Akkaraju garu who shared his in-depth knowledge on AI and ML to our future generation kids and also Special Thanks to all 300 Kids for their great cooperation in the class.









# విజయవంతంగా తానా కళాశాల అభినందన కార్యక్రమం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తానా కళాశాల' అభినందన కార్యక్రమాన్ని తానా DFW కార్యవర్గం ఫ్రిస్కోలోని శుభం ఈవెంట్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తానా కార్యవర్గంతోపాటు పలువురు కళాప్రియులు విచ్చేసి కళాశాల కార్యక్రమ వివరాలతో పాటుగా A2B వెజిటేరియన్ రెస్టారెంట్ మరియు కొప్పెల్ పీకాక్ రెస్టారెంట్ వారి పసందైన విందు భోజనాన్ని కూడా ఆస్వాదించారు.

ఈ కార్యక్రమాన్ని తానా DFW ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన స్వాగతోపన్యాసం, సంగీత గురువు సమీరా శ్రీపాద ప్రార్థనాగీతంతో ప్రారంభించారు. అనంతరం తానా కళాశాల చైర్మన్ డా. రాజేష్ అడుసుమిల్లి, కో-ఛైర్ మాలతీ నాగభైరవ సభికులకు కళాశాల కార్యక్రమాల గురించి వివరించారు. గత ఐదేళ్లుగా తానా సంస్థ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న కూచిపూడి, భరతనాట్యం, సంగీతం కోర్సులకి ఎనలేని స్పందన లభిస్తోందని, ఇప్పటికి దాదాపు 400 పైగా విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరి ఒక క్రమపద్ధతిలో కళలను నేర్చుకుంటూ ప్రతి సంవత్సరం థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు తీసుకుని పద్మావతి విశ్వవిద్యాలయం సరిఫికేట్స్ పొందుతున్నారని తెలిపారు. వివిధ పూర్వ తానా అధ్యక్షులు అలాగే ప్రస్తుత అధ్యక్షులు అంజయ్య చౌదరి సహకారంతో ఈ కళాశాల అభివృద్ధి సాధ్యపడిందని పేర్కొన్నారు.




తానా పూర్వాధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ కళాశాల కార్యరూపం దాల్చడానికి తానా సంస్థ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో కలిసి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. మహిళా విశ్వవిద్యాలయం సలహా సహకారాలతో ఈ శిక్షణా తరగతులని అమెరికా అంతటా విస్తృతం చేసే దిశగా కృషి చేస్తున్న కళాశాల ఛైర్స్ రాజేష్ అడుసుమిల్లి, మాలతీ నాగభైరవలను అభినందించారు. తానా పూర్వాధ్యక్షులు డా. రాఘవేంద్ర ప్రసాద్ సూదనగుంట మాట్లాడుతూ భారతీయ కళలు తద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే దిశగా తానా పని చేయాలనే తన ఆకాంక్ష ఈ విధంగా సాకారం అవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల నాల్గవ సంవత్సరం సీనియర్ విద్యార్థులకి పరీక్షలు నిర్వహించడానికి భారతదేశం నుండి విచ్చేసిన ప్రొఫెసర్ డా. హిమబిందు ఉప్పరి తానా కళాశాలతో తన అనుభవాన్ని పంచుకున్నారు. ఇక్కడ అమెరికాలో నృత్యం, సంగీతం నేర్చుకుంటున్న చిన్నారులు బడి, ఆటలు ఇతర వ్యాపకాల మధ్య కళలకు కూడా ఇస్తున్న ప్రాముఖ్యత, దానికోసం వారు తమకున్న సమయాన్ని ఎలా చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారో చూస్తే చాలా ఆనందం కలుగుతోందన్నారు.

అనంతరం వివిధ తానా కార్యక్రమాలకు అలాగే తానా కళాశాల అభ్యున్నతికి ఎంతో సహకారం అందిస్తున్న నృత్య, సంగీత గురువులు పద్మ శొంఠి, డా. సుధా కలవగుంట, శ్రీలత సూరి, కల్యాణి ఆవుల, హేమ చావలి, సమీర శ్రీపాద గార్లను తానా కార్యవర్గం ఘనంగా సత్కరించింది. అలాగే భారతదేశం నుండి





















విచ్చేసిన ప్రొఫెసర్ డా. హిమబిందుగారికి జ్ఞాపిక బహూకరించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు సంస్థ టాంటెక్స్ అధ్యక్షురాలు లక్ష్మి పాలేటి, తానా ప్రతినిధులు మురళి వెన్నం, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, సాంబ దొడ్డ, నాగరాజు నలజుల, వెంకట్ ములుకుట్ల, లెనిన్ తుళ్లూరి, రాజా నల్లూరి, ప్రవీణ్ కొడాలి, రాజేష్ పోలవరపు, విజయ్ వల్లూరు, వెంకట్ తొట్టెంపూడి, చంద్ర రెడ్డి పోలీస్, ప్రమోద్ నుతేటి, పవన్ గంగాధర, దీప్తి సూర్యదేవర, మధుమతి వైశ్యరాజు, శ్రీదేవి ఘట్టమనేని, అరవింద జోస్యుల తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతమవడంలో తోడ్పడ్డారు.

చివరిగా తానా కళాశాల ఛైర్మన్ డా. రాజేష్ అడుసుమిల్లి ఈ సాహితీ కార్యక్రమం ఇంత అత్యద్భుతంగా జరగడానికి సహకరించిన తానా కార్యవర్గసభ్యులకు, సురేష్ మండువకు, విచ్చేసిన గురువులకు, సభా ప్రాంగణాన్ని ఎంతో చక్కగా అలంకరించిన గోల్డ్ డస్ట్ డెకొరేటర్స్ యామిని సూరపనేని, A2B రెస్టారెంట్ యాజమాన్యం, పీకాక్ రెస్టారెంట్ యాజమాన్యంకు, హాజరైన సభికులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపి కార్యక్రమాన్ని ముగించారు.



# డల్లాస్‌లో ఆహార పదార్థాల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో 'ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్', 'నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్' వారికి పేదల సహాయార్థం ఆహార పదార్థాలను దానంగా అందజేశారు.

కోవిడ్ మహమ్మారితో ఎందరో ఉపాధి కోల్పోయి మనుగడ ఎలా సాగించలేని పరిస్థితుల్లో 'మానవసేవే మాధవసేవ' అనే నినాదంతో తానా బృందం సారథ్యంలో 3000 మంది పైగా పేదవారికి ఒక్కరోజుకి సరిపడే ఆహార పదార్థాలను దానం చేశారు తానా డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన.




అమెరికా మన తెలుగువారెందరికో జీవనోపాధి కల్పించి, సొంత పౌరులుతో సమానంగా ప్రవాసుల ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పించిదనడంలో ఎటువంటి సందేహంలేదు. మనకు ఎంతో ఇచ్చిన దేశానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే సదుద్దేశంతో ప్రవాసంలో వున్న తెలుగువారితోపాటు అమెరికా సమాజంతో మమేకమై ఇక్కడ పేదరికంలో వున్న వారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నాం అని చెప్పడానికి చాలా ఆనందంగా వుందన్నారు సతీష్ కొమ్మన. ఇటువంటి సమాజసేవాకార్యక్రమాలు చేపట్టడానికి, తానాలాంటి స్వచ్ఛంద సంస్థకి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన దాతలు, కార్యకర్తలకు తానా బృందం ధన్యవాదాలు తెలియజేశారు. మరిన్ని జన ప్రయోజనకరమైన కార్యక్రమాలతో అన్ని సంస్థలతో కలసి పనిచేసేందుకు తానా ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, అందరు తానా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు సతీష్.




పేదల సహాయార్థం ఆహార పదార్థాల దానం కార్యక్రమంలో తానా కార్యవర్గ బృందం మురళీ వెన్నం, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, రాజేష్ అడుసుమిల్లి, సాంబ దొడ్డ, పరమేష్ దేవినేని, నాగరాజు నలజుల, డా. ప్రసాద్ తోటకూర, కళ్యాణి తాడిమేటి, మధుమతి వైశ్యరాజు, దీప్తి సూర్యదేవర, చంద్ర పోలీస్, ప్రమోద్ నూతేటి, చినసత్యం వీర్నపు, శ్రీదేవి ఘట్టమనేని, లెనిన్ వీరా, గణేష్ నలజుల, వెంకట్ బొమ్మ తదితరులు విరాళాలు అందించి, కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్, నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్‌వారికి, వివిధ ప్రసార మాధ్యమాలకు, వివిధ కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు.






# TANA FOOD DRIVE

## CLT Tana Food Donation

Telugu Association of North America 'TANA' organized a food drive on December 18th. As part of 'Feed the Needy' initiative, this compassionate event was executed by TANA Charlotte chapter led by Naga Panchumarti, Regional Coordinator for TANA Appalachian region.







## TANA Mid-Atlantic Team

Philadelphia Area conducted a food drive as part of the TANA Cares Initiative to help the needy. The team donated non-perishable food items to Manna on Main Street at Lansdale, PA. Thanks to all our donors, Ravi Potluri, Satish Tummala, Sunil Koganti, Suresh Yalamanchi, Ranjit Mamidi, and TANA leadership for their support and for making this happen.

## Harrisburg

PTANA Mid-Atlantic Team conducted a food drive as part of TANA Cares Initiative to help feed the hungry on Saturday, December 13th. Harrisburg City Coordinator Venkat Chimmili along with Satish Chundru coordinated the event with active support from TANA Harrisburg team. Thanks to Satish Tummala, Gopi Vagvala, Venu Makkena & Upendra Devineni for attending the event.

Sunil Koganti, Mid-Atlantic RC thanked all the donors and leadership for their support. The "New Hope Ministries" is very appreciative of the donations and thanked TANA.





# TANA-BATA Food Bank Community Service Event 2021

Telugu Association of North America-TANA and Bay Area Telugu Association-BATA Teams joined hands together and volunteered at Second Harvest Of Silicon Valley to help sort produce (to prepare food for distribution by verifying, sorting, labeling, and repacking food items) at it's Cypress Food Distribution Center in North San Jose. The team was able to achieve a high goal of sorting 10,000 Pounds of Food that is ready for distribution to the needy in Bay Area Silicon Valley.

Every volunteer involved in this noble event, expressed their immense satisfaction in doing this community service that directly impacts the people in need during this holiday season. Second Harvest Of Silicon Valley Management expressed their gratitude and thanked TANA & BATA volunteers for their invaluable service during this unprecedented pandemic times.






The event was coordinated by Ram Thota and well attended by Sateesh Vemuri, Vijaya Aasuri, Murali Kolli, Veeru Vuppala, Yaswant Kudaravalli, Prasad Mangina, Surendra Karumanchi, Sandeep Golla, Hari Sannidhi, Sanketh Kasupa and several other youth volunteers to help reach the team's community service goal for the day.



Ram Thota, RC, Northern California, thanked all the volunteers, TANA Leadership, TANA Northern California Team, BATA Team, especially those youth volunteers that joined in this great community service event.

PRESTIGIOUS GATED COMMUNITY BY

INDU INFRA PROJECTS

# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.



Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

Member CREDAI

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net

### తానా సహకారంతో ప్రచురిస్తున్న

# కథ 2020 ఆవిష్కరణ




**గత ముప్పై సంవత్సరాలుగా వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్‌ల సంపాదకత్వంలో వెలువడుతున్న సాంవత్సరిక ఉత్తమ కథాసంకలనం కథ 2020 ఆవిష్కరణ హైదరాబాదులో జరిగింది. కథ 90 సంకలనం 1991 డిసెంబర్‌లో విడుదలయిన దగ్గరనుంచి ఈ 31 సంవత్సరాలుగా నిరాటంకంగా వెలువడుతూనే ఉంది. గత ఇరవై సంవత్సరాలుగా తానా కొంత ఆర్థిక సహకారం అందించడంతో ఈ సంకలనాలు తక్కువ రేటుకే పాఠకులకి అందజేయగలుగుతున్నారు.**




రెండు రాష్ట్రాల్లోని వివిధ పట్టణాలలో కథ సంకలనం ఆవిష్కరణలు పండుగ వాతావరణంలో జరుగుతుండేవి. ఈ సంవత్సరం *కథ 2020* కరోన నిబంధనల కారణంగా హైదరాబాదులో డిసెంబర్ 26, 2021న ప్రెస్ క్లబ్‌లో నిరాడంబరంగా ఉత్సాహ పూరిత వాతావరణంలో ప్రముఖ కథ, నవలా రచయిత మధురాంతకం నరేంద్ర ఆవిష్కరించారు.

తొలుత రచయిత కె.ఎమ్. మునిసురేష్ పిళ్లే అతిథులను, వక్తలను వేదిక మీదికి ఆహ్వానించారు. సభకు ప్రముఖ కథకులు ఆడెపు లక్ష్మీపతి అధ్యక్షత వహించగా, ఆత్మీయ అతిథులుగా ప్రముఖ కవి కె. శివారెడ్డి, కార్టూనిస్ట్ నర్సిం, హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకురాలు గీతా రామస్వామి ఈ సభలో పాల్గొన్నారు.

గత ముప్పై సంవత్సరాల ప్రచురణ అనుభవాలను, కథల ఎంపిక ప్రమాణాల గురించి కథాసాహితి సంపాదకులు వాసిరెడ్డి నవీన్ తన క్లుప్త ప్రసంగంలో వివరిస్తూ, కథల ప్రమాణాలు రానురాను తగ్గిపోవటానికి కారణాలను విశ్లేషించారు.

మానవ జీవితంలోని అన్ని పార్శ్వాలను ప్రతిబింబిస్తున్న తెలుగు కథ కొత్త సరిహద్దుల్లోకి ప్రవేశించిందని, తెలుగు కథ కొత్త పుంతలు తొక్కుతోంది అని అనడానికి కథాసాహితి సంకలనాలు నిదర్శనం అని ఆడెపు లక్ష్మీపతి అన్నారు.

సాహిత్య ప్రమాణాలు పెంచటంలో కథాసాహితి కృషి ప్రత్యేకమైందని, డిజిటల్ మాధ్యమాల వేదికగా వస్తున్న కథల్లో ప్రమాణాలు లోపిస్తున్నాయని *కథ 2020* ఆవిష్కరించిన మధురాంతకం నరేంద్ర అభిప్రాయపడ్డారు.

ప్రముఖ కవి శివారెడ్డి మాట్లాడుతూ, ఇతర భాషలకు తీసిపోని విధంగా తెలుగు కథ ఎదిగిందని, గత మూడు దశాబ్దాలుగా సమాజంలో చోటు చేసుకున్న సామాజిక, సాంస్కృతిక పరిణామాలకు కథాసాహితి సంకలనాలలోని కథలు అద్దం పడతాయని అన్నారు.

చిత్రకారుడు నర్సిం కథతో తన అనుబంధాన్ని వివరించగా, గీతా రామస్వామి తెలుగు పాఠకుల సంఖ్య తగ్గిపోవటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రముఖ కథావిశ్లేషకులు ఎ.వి. రమణమూర్తి ఈ సంకలనంలోని పన్నెండు కథలను సోదాహరణంగా విశ్లేషించారు.

కథాసాహితి సహ సంపాదకుడు పాపినేని శివశంకర్ ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ, ఈ సంకలనాలతో అనేకమంది కొత్త రచయితలు కథా రచనకు శ్రీకారం చుట్టారని, అనంతరం వారు మంచి కథకులుగా రూపొందారని అంటూ, తానా చేస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ఈ కథాసంకలనంలోని కథా రచయితలు వాడ్రేవు వీరలక్ష్మీదేవి, తల్లావజ్ఝల పతంజలిశాస్త్రి, అఫ్సర్, బమ్మిడి జగదీశ్వరరావు, కుప్పిలి పద్మ, పాపినేని శివశంకర్, డా॥ కె.వి. రమణరావు, మహమ్మద్ ఖదీర్‌బాబు తమ కథల నేపథ్యాన్ని వివరించారు. మృణాళిని రాసిన కథా నేపథ్యాన్ని వాసిరెడ్డి నవీన్ చదివారు.



## ప్రసిద్ధ తెలుగునాటకాల పరిచయ సభ

*తానా, అరవింద ఆర్ట్స్ సంయుక్తంగా ప్రచురించిన బృహద్ నాటక సంకలనం 'ప్రసిద్ధ తెలుగు నాటకాలు' పరిచయసభ విజయవాడలో జరుగుతున్న 32వ పుస్తక మహోత్సవంలో జనవరి 7న జరిగింది.*

*ఈ సంకలనాలకు నాటక, కథారచయిత వల్లూరు శివప్రసాద్, నాటకప్రయోక్త గంగోత్రి సాయి సంపాదకులు. దాదాపు 5000 పేజీలున్న ఈ నూరు నాటకాల సంకలనం 6 సంపుటాలుగా వెలువడటం భారతీయ నాటకరంగ చరిత్రలో అరుదైన సంఘటనగా పాల్గొన్న వక్తలు అభిభాషించారు. ఈ సభలో ప్రముఖ కవి కె. శివారెడ్డి, అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ, డా॥ బి. జయప్రకాష్, హెచ్.ఆర్.ఎస్. ప్రసాద్‌తో పాటు సంపాదకులిద్దరూ పాల్గొన్నారు.*

*ఈ ప్రాజెక్ట్‌కి ఆర్థిక సహకారం అందించిన కొడవళ్ల హనుమంతరావు వితరణ అభినందనీయం.*







# అతడే ఒక సముద్రం

పూదూరి శివతాత్విక్



ఏదైనా పుస్తకం చదవడం ఒక ఎత్తు. దానిపై సమీక్ష రాయడం ఇంకో ఎత్తు. హెమ్మింగ్ వే రాసిన Old Man And The Sea నవలని రవి వీరెల్లి, స్వాతికుమారి తెలుగులో అనువాదం చేసారు. అది ఎగురుకుంటూ ఏడో తరగతి చదువుతున్న పిల్లాడి ముందు వాలింది. పుస్తకాన్ని గుండెలకి హత్తుకున్నాడు. హెమ్మింగ్ వే సముద్రంలో ఈత కొట్టినంతగా సంతోషిస్తూ దోసిలితో పట్టేసాడు. ఒక్క వరుస కూడా వదలకుండా చేసుకు నీళ్లు కట్టినట్టు ఎంతో నిదానంగా, ఎంతో కుదురుగా స్వదస్తూరీతో కథని ఒడ్డుకి చేర్చాడు. ఆ చిన్నారి ప్రేమని పైనుండి చూసి మురిసిపోయిన హెమ్మింగ్‌వే నీ పేరేమిటని అడిగాడు. నా పేరు శివ తాత్విక్ అని చెప్పాడు. నా జన్మ ధన్యమైందని హెమ్మింగ్ వే మురిసిపోయాడు.
శివ హైదరాబాద్‌లో ఇప్పుడు ఏడవ తరగతి చదువుతున్నాడు. శివ వాళ్ల నాన్న కూడా అప్పుడప్పుడు కథలు రాస్తాడు. ఆయన పేరేదైతేనేంటి? ఇప్పుడాయన శివా వాళ్ల నాన్నగానే చెలామణీ అవుతాడు.

అతడే ఒక సముద్రం పుస్తకాన్ని ఎర్నెస్ట్ హెమింగ్వే రాసాడు. హెమింగ్వే తనకి జరిగినవన్నీ కూడా కలిపి ఈ పుస్తకం రాసాడు. ఈ కథలో ఒక ముసలాయన ఉంటాడు. అతనికి ఒక బాబు పరిచయం. ఆ బాబు ఎప్పుడూ ఈ ముసలాయన కోసం తినేటివి, ఇంకా కావలసినవన్నీ తెస్తూ ఉంటాడు. ఈ బాబుకు ముసలాయన పడవ నడపడం, చేపలు పట్టడం అన్నీ నేర్పిస్తాడు. ఎందుకంటే ఈ ముసలాయన ఒక మత్స్యకారుడు.

ఒకసారి మత్స్యకారుడు సముద్రంలోకి ఒక చేపను పడదామని వెళుతాడు. ముసలాయనకు ఒక పెద్ద చేప చిక్కుతుంది. దానితో అలా మూడు రోజుల దాకా గడుపుతాడు. ఈయన దాన్ని తమ్ముడుగా అది బతికినంత కాలం గడుపుతాననుకుంటాడు. మధ్యలో అతనికి తెలుస్తుంది, అది ఒక మహా బ్లూ మార్లిన్. అది ఒక్కసారిగా పైకి దూకుతుంది. అప్పుడే ముసలాయన దాని వెన్నుముక్క దగ్గర గురిచూసి పంట్రకోలను గుచ్చుతాడు. దాన్ని ఇంకా రెండు సార్లు మళ్లీ కుచ్చి చంపేస్తాడు.



అతను అనుకుంటాడు, నేను స్వయంగా నా తమ్ముడిని చంపేసానే అని. కానీ ఏం చేసేది లేక దానికి ఉచ్చు బిగించి నోరు కట్టేసి తాడుతో దాన్ని పడవకు కట్టేసి బయలుదేరుతాడు.

వెళ్లేదారిలో అతను దాని ధర గురించి ఆలోచించుతాడు. కానీ అప్పుడే సొరచేప ముసలాయన పట్టిన బ్లూ మార్లిన్ తోకను కొరుకుతుంది. దానివల్ల బ్లూ మార్లిన్ నుండి రక్తం కారుతుంది. ఇక ఆ రక్తంవల్ల ఇంకెన్ని సొరచేపలు వస్తాయో అని అనుకుంటాడు.

అప్పుడు అతను పంట్రకోలను పట్టుకుని వచ్చిన ప్రతిదానిలోకి దాన్ని గుచ్చుతాడు. కానీ ఎంత చేసినా ఆ బ్లూ మార్లిన్ నుండి మాంసాన్ని తింటూనే ఉంటాయి. పాపం ఇక దానిలో సగం కన్నా తక్కువ భాగం మిగిలి వుంది. అతను తనకు తాను చెప్పుకుంటాడు: అవి నన్ను నాశనం చేయగలవు కానీ ఓడించలేవు అని. తరువాత ఆ మిగిలిన భాగంతోనే తిరిగి వెళ్లిపోతాడు.

అక్కడ బాబు ముసలాయన కోసం వేడి వేడి కాఫీ పట్టుకొస్తాడు. తరువాత ముసలయాన పడుకుంటాడు. పిల్లాడు పడవ దగ్గరికి వెళతాడు. అంతే అప్పుడే అంతా జనం దాని చుట్టూ మూగి దాన్ని చూస్తారు.

పిల్లాడు ఇంటికి తిరిగివెళ్లి ముసలాయనతో మాట్లాడుతాడు. తరువాత ఆ ముసలాయన మళ్లీ నిద్రలోకి జారుతాడు. పిల్లాడు అలా అతని ముందు కూర్చుంటాడు.

*ఈ పుస్తకం వల్ల ఎర్నెస్ట్ హెమింగ్వేకు నోబెల్ బహుమతి అందింది.*

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613



### తానా, ఆట, నాటా, నాట్స్, టాంటెక్స్ ఆధ్వర్యంలో

# పద్మశ్రీ చెంబోలు 'సిరివెన్నెల' సీతారామశాస్త్రికి నివాళి




ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ (తానా), ఆట, నాటా, నాట్స్, టాంటెక్స్ ఆధ్వర్యంలో డాలస్‌లో పద్మశ్రీ చెంబోలు 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిగారికి అశ్రునివాళి నీరాజనం పలికారు.

తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కార్యక్రమాన్ని ప్రారంబించి మనందరం ఇలా సిరివెన్నెలగారి సంతాపసభలో కలుసుకోవడం బాధా కరం అన్నారు. వారు సినీ, సాహిత్యరంగాలకి చేసిన కృషి మరువలేనిదని, వారి ఆత్మకి శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తరువాత నాటా ఉత్తరాధ్యక్షులు డా. శ్రీధర్ రెడ్డి కొరిశపాటి, టాంటెక్స్ అధ్యక్షులు లక్ష్మి అన్నపూర్ణ పాలేటిని వేదిక పైకి ఆహ్వానించి మాట్లాడవలసిందిగా కోరారు. వారు మాట్లాడుతూ సిరివెన్నెలగారు మన మధ్యలో లేకపోవడం దురదృష్టకరమని, ఒక మంచి రచయిత, సాహితీవేత్తని కొల్పోయామని, వారి ఆత్మకి శాంతి కలగాలని కోరారు.

సభకు విచ్చేసిన వారు పుష్పాలు అర్పించి, క్రొవ్వత్తులు వెలిగించి సిరివెన్నెలగారికి సంతాపాన్ని తెలియజేశారు.

అనంతరం తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, సిరివెన్నెలగారు తనకి చాలా ఆత్మీయులు అని, బావగారు అని ఆత్మీయంగా పలకరించేవారని, ఆ పిలుపు ఇలా అర్థాంతరంగా శాశ్వతంగా దూరం అవుతుందని వూహించలేదని అన్నారు. తెలుగు జాతి ఒక అద్భుతమైన ఆణిముత్యాన్ని కోల్పోయిందని, సినీ, సాహిత్యరంగాలకి ఇది ఒక చీకటిరోజు అని, వారు లేని లోటు తీర్చలేనిదని తెలియజేశారు. సిరివెన్నెల గారిని 2013లో తానా మహసభలకు ఆహ్వానించాం అని, వేరే ముఖ్యమైన పనులు వలన రాలేకపోతు న్నందుకు బాధగా వుందని, తప్పకుండా మరలా డల్లాన్‌లో కలుద్దాం అన్నారని గుర్తుచేసుకున్నారు. 2019లో వారికి 'పద్మశ్రీ' వచ్చిన




తరువాత చాలా కార్యక్రమాలు చేపట్టడానికి సన్నద్ధులవుతున్న తరుణంలో, కోవిడ్ కారణంగా వారు అమెరికా రావడానికి వీలుపడలేదని, తరువాత పరిణామాలు మన అందరికి తెలిసినవేనని అన్నారు.

తోటకూర ప్రసాద్ సిరివెన్నెల కుటుంబంతో వున్న అనుబంధం గురించి గుర్తు చేసుకుంటూ, హైదరాబాద్‌లో జరిగిన తన కుమారుని పెండ్లికి ఆహ్వానించగా, వారు విచ్చేసి దంపతులను ఆశీర్వదించారని, ఆరోజు మరువలేనిదని అన్నారు. గత సంవత్సరం డిసెంబరు మాసంలో తానా 'ప్రపంచ సాహిత్యవేదిక' ద్వారా నేను నిర్వహించిన 'సినిమా పాటల్లో సాహిత్యం' అనే అంశం పై వారి ప్రసంగం అద్భుతంగా సాగిందని తెలియజేశారు. అటువంటి ఒక ఆత్మీయ మిత్రుని కోల్పోవడం మనసుని కలిచి వేసిందని, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తరువాత సిరివెన్నెలగారికి అతి సన్నిహితులైన యాజి జయంతి, సిరివెన్నెలతో స్టీల్ ప్లాంట్‌లో పని చేస్తున్నప్పుడు వారితో గడిపిన రోజులు గుర్తుచేసుకొని, డాలస్ ఎప్పుడు వచ్చినా తమ ఇంట్లో కలిసేవారని చెప్పారు. భీంశంకర్ రావ్ తెలిదేవర, మురారి సినిమా పాటలు తమ ఇంట్లోనే రాశారు అని, అలా వారితో గడిపిన మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.

సుబ్రమణ్యం జొన్నలగడ్డ, ఇస్మాయిల్ పెనుగొండ, విజయ్ కాకర్ల, చినసత్యం వీర్నపు, చంద్రహాస్ మద్దుకూరి, లెనిన్ వేముల, అనంత్ మల్లవరపు, రమణ జువ్వాది, యుగంధరాచార్యులు, కళ్యాణి తాడిమేటి, పలువురు ప్రవాస భారతీయులు అధిక సంఖ్యలో బాధాతప్త హృదయంతో ఈ సమావేశానికి విచ్చేసి సిరివెన్నెలగారితో తమకున్న అనుబంధం, పరిచయం, అనుభూతులను పంచుకున్నారు. అక్షరయోధుడు, అమరజీవి సిరివెన్నెల మన మధ్యలో లేకపోయిన వారు మనకు అందించిన సాహిత్యం, పాటలు జగత్తు వున్నంత వరకు మధుర స్మృతులుగా నిలిచిపోతాయని తెలియజేశారు.

లోకేష్ నాయుడు, నాగరాజు నలజుల, పరమేష్ దేవినేని, శ్రీకాంత్ పోలవరపు, శాంత, విశ్వనాధం పులిగండ్ల, గీత, వేణు దమ్మన, ఎన్.ఎమ్.ఎస్. రెడ్డి, బసవి ఆయులూరి, మొదలైన పురప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేదిక ఇచ్చిన మైత్రి రెస్టారెంట్‌వారికి, వివిధ ప్రసార మాధ్యమాలకు, వివిధ కమిటీసభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు. అందరూ సిరివెన్నెలగారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించడంతో కార్యక్రమం ముగిసింది.



# 3 మంచుపల్లకీ







ఎడిటర్ అనిల్‌బేచ్‌తో పాటు ఆ ఆళ్వార్‌పేట జంక్షన్‌లో నడుస్తున్న నాకు, నా కళ్లల్లోకి సూటిగా చూస్తా, 'ఎడిట్ చేశాక నేను పైకొచ్చి చూస్తాను,' అన్న చారుహాసన్‌గారి మాటలు గుర్తొస్తున్నాయి. అలా వచ్చినప్పుడల్లా ఎవరో నన్ను పట్టుకుని గట్టిగా కుదిపేస్తున్నట్టనిపిస్తుంది.

ఆ ఆనంద్ హోటల్లో మసాలా దోశ తినేసి తిరిగొస్తా శామ్‌కోలో ఇరానీ చాయ్ తాగుతుంటే దారి పొడుక్కీ డబ్బింగప్పుడు లూపులాగ ఆ మాటే గుర్తొస్తుంటే... 'ఇదెక్కడి గొడవరా బాబూ' అంటా అదోరకం టెన్షన్!

గేటుదాటి ఇంట్లోకొచ్చిన నాకు, హాల్లో ఆ చారుహాసన్‌గారు కనపళ్లేదుగానీ మెరుపు మెరిసినట్టు కమలహాసన్ కనిపించేడు. "బీరువాలోంచి నాకో పాంట్ తియ్యి," అంటా గొంతు పెంచి అవతలి గదిలో వున్న భార్య వాణీ గణపతికి చెపుతున్నాడు. దూరంగా ఉన్న పెరట్లో ఇంకో ఆడావిడ, హాసిని వాళ్లమ్మగారయ్యుంటుంది పూలు కోసుకుంటా కనిపించేరు. అసలీ సుహాసినెక్కడికెళ్లుంటదీ? అనుకుంటా మెట్లెక్కి ఎడిటింగ్‌రూమ్‌లో కెళ్తుంటే, "ముందేం చేద్దాం? సీన్సా? సాంగ్సా?" అడిగేడు అనిల్.

"కొంచెం హుషారొస్తది సాంగ్‌తో మొదలెడదాం పని," అంటా ఫస్ట్ సాంగ్ రషెస్ తీయమన్నాను. ఇపుడు నాలోపల షూట్ జరుగుతున్నపుడున్న టెన్షనూ, కంగారూ లేవు. పైగా ఎడిటింగ్ అంటే మొదట్నుంచీ నాకు ఇష్టం. ఎడిటింగ్ గురించి రాజ్‌కపూర్ చెప్పిందిపుడు గుర్తుకొస్తుంది. మొన్న అసిస్టెంట్‌గా పని చేసిన సీతాకోకచిలుక ట్రైలర్ తయారు చేస్తున్నప్పుడెంత హుషారు! దాని ఎడిటరైన చంటి (కోటగిరి వెంకటేశ్వరరావు)గారు ముందు నన్నేం పట్టించుకోలేదుగానీ ఫస్ట్ కట్ తర్వాత, 'బాగుంది వంశీ నీ స్కీము,' అంటా ఎంత మెచ్చుకున్నారనీ! ఆండాళ్ థియేటర్‌లో నా గురువు భారతీరాజా చూడబోయే ముందు తిడతాడేమో అని ఎంత భయపడిపోయేనో! తీరా చూసేక నన్ను పిల్చి మెచ్చుకున్నప్పుడు ఆస్కార్ అవార్డ్ వచ్చినంత సంబరం. ఆ చీకటి రాత్రి నేనొక్కడ్నే పార్టీ చేసుకుంటా, 'ఇది నా మొదటి క్రియేటివ్ జాబ్,' అనుకుంటా పొంగిపోతుంటే అడుగులో అడుగేసుకుంటూ వచ్చిన మా పిల్ల తన చిన్ని కాలితో తన్ని, సీసాలోదంతా ఒలకబోసేసింది.

తల్చుకుంటుంటే ఆ తన్మయత్వం అలాగిలా లేదు.

'పగలు రేయిలో జారకముందే...' అంటా మొదలయ్యే ఆ సాంగ్ సౌండ్ పాజిటివ్, రషెస్ మూవియోలలో ట్రెడ్ చేయించిన అనిల్ పక్కనే కూర్చున్న నేను, "లిప్ సింక్ లేదు మోంటేజ్ సాంగ్," అంటా మార్కింగ్ మొదలెట్టేను.

మర్నాడు మధ్యాహ్నానికల్లా ఆ సాంగ్ ఫస్ట్ వెర్షన్ కట్ చేసి చూసుకుని సైలెంట్‌గా కళ్లు మూసుకున్నాను. కాసేపయ్యేక, హుషారుగా శామ్‌కోకెళ్లి టీ తాగి వస్తుంటే వాళ్లింటవతల్నుంచి పరుగెట్టుకుంటా వచ్చిన సుహాసిని నన్ను పలకరించి, "నిన్నట్నించీ ఎడిట్ చెయ్యడం మొదలెట్టేరంటగదా? మా పెద్ద బాబాయ్ చంద్రహాసన్‌గారి ఊరెళ్లి ఇందాకే వచ్చేను. మీ వెనకాలే వస్తున్నాను నాకిపుడేం చూపిస్తారు?" అంది అరవంలో.

ఎడిటర్ అనిల్‌ని ఆవిడగారికి పరిచయం చేసేక, "ఫస్ట్ సాంగ్," అన్నాను.

"అందులో నేను లేనుగదా! అయినా చూసేస్తాను పదండి," అంటా నవ్వింది.

స్టార్టయిన ఆ మూవీయోలాలో పాట మొత్తం చూసిన సుహాసిని మెరిసే కళ్లతో మమ్మల్ని చూస్తా, "వెరీనైస్. మళ్లీ చూస్తాను," అనేటప్పటికి మళ్లీ ట్రెడింగ్ చేసేడు ఆ అనిల్ అసిస్టెంట్.

రెండు మూడుసార్లు చూసేక, "కొన్ని షాట్స్ క్రియేటివ్‌గా వున్నాయి. ఆ గిరీష్ వర్షంలో తడుస్తా కెమేరావేపొచ్చే షాట్ మ్యూజిక్‌కి భలే సింకయింది. మా వాళ్లందరికీ చూపించేస్తాను," అంది.

నవ్విన నేను, "మీ ఫాదర్‌కి అపుడే చూపించొద్దు," అన్నాను.

"డిస్కషన్ పెడతారనా?... సరే," అంటూ ఆల్ ద బెస్ట్ చెప్పి వెళ్లిపోయింది.

సాయంత్రం వచ్చిన నిర్మాత ప్రసాదరావుగారు కూడా రెండు మూడుసార్లు చూసి, "మా కళ్యాణికి కూడా చూపించాలి" అన్నారు.

"కళ్యాణి ఎవరూ?"

"ఎవరంటావేంటీ నా వైఫయ్యా."

*

చిరంజీవిగారి మిగతా డేట్లకోసం ఆయన డైరీ చూసే ఎస్పీ వెంకన్న బాబు దగ్గరకీ అప్పు డప్పుడూ అరవింద్‌గారి దగ్గరకీ వెళ్లొస్తున్న సత్యంగారు, "హైదరాబాదులో జరుగుతున్న ఆలయశిఖరం షూటింగ్ లో ఉన్నారు చిరంజీవి గారు. నవ్వక్కడికెళితే సాయంత్రాలు డబ్బింగ్ చెపుతారంట," అన్నారు.

'సరే' అంటా బయల్దేరెళ్లిన నా మకాం మళ్లీ గోపాలక్రిష్ణగారి ఆఫీసులోనే.

సాహిత్యంమీదా సంగీతంమీదే గాకుండా పాత హిందీ సినిమాలమీద అవగాహన ఉన్న గోపాలకృష్ణ గారు, "బిమల్‌రాయ్ మధుమతి చూశావా? బ్లాక్ అండ్ వైట్ సినిమా. నాకైతే ఆ నలుపు తెలుపుల్లో ఏడురంగులు కనిపిస్తాయి... వైజయంతిమాల అందాన్ని ఈ జన్మకి మర్చిపోలేం. చీకటిగా వున్న థియేటర్లో ఆ సినిమా చూస్తున్నపుడు రకరకాల పూలు నా మీద జల్లినట్టు ఒకటే సువాసనలు.

"...పంతొమ్మిది వందల నలభై ఎనిమిదిలో వచ్చిన కల్పన అనే సినిమా నువ్వు చూసే అవకాశం వుండదు. అమల అనే ఆవిడ హీరోయిన్," అంటా ఆ మధ్యాహ్నందాకా తను చూసిన హిందీ క్లాసిక్స్ గురించి చెప్పేకా, "నిన్నో మంచి హోటలుకి భోజనానికి తీసుకెళ్తాని వ్వేళ," అన్నారు.

అలా ఆయన్తో నాలుగింటిదాకా గడిచేక ఆయన కారులోనే సారథీ స్టూడియో డబ్బింగ్ థియేటర్ ముందు దిగి ప్రొజక్టర్ ఆపరేటర్‌కి నాతోపాటు తెచ్చిన లూప్స్ కేన్స్ హేండోవర్ చేసేశాక, 'ఆ చిరంజీవిగారెప్పుడొస్తారా' అనుకుంటా ఎదురుచూస్తున్నాను.

సాయంత్రం ఏడుదాటేక కారు దిగిన చిరంజీవి చీకటిగా వున్న ఆ డబ్బింగ్ థియేటర్లో కొస్తా నన్ను చూసి, "సారీ అమ్మా... ఇప్పటిదాకా జరిగింది షూటింగు. నువ్విక్కడ నాకోసం వెయిట్ చేస్తున్నావని జెప్పి హోటలుక్కూడా వెళ్లకుండా వచ్చేసేను," అంటుంటే, "అయ్యో పర్లేదండీ," అన్నాను.

మైక్ పెట్టడానికి ఆయన దగ్గరకొచ్చిన రికార్డిస్టు, "సార్! డబ్బింగ్ కూర్చుని చెపుతారా నిలబడి చెపుతారా?" అన్నాడు.

"నిలబడే."

ఆయన స్టాండింగ్ పొజిషన్‌కి ఆ ఏకేజీ మైక్ ఫిక్స్ చేసిన రికార్డిస్ట్ మధుగారు బయటికెళ్లిన వెంటనే ఆ హాలు మూలెక్కడో వెలుగుతున్న గుడ్డిదీపం కూడా ఆరిపోడంతో చీకటే చీకటి.

ప్రొజక్టర్లో లూప్ తిరగడంతో తెరమీద సినిమా పడ్తోంది.

ఆ షాట్స్‌నే చూస్తున్న చిరంజీవి, "డబ్బింగ్ తర్వాత చెపుతానుగానీ వరసగా మూడు నాలుగు లూప్స్ వేస్తూ ఉండండి చూస్తాను," అన్నారు.

పైన హాల్ వెనకాల ప్రొజక్టర్ దగ్గరున్న ఆపరేటర్ బిక్షపతికి ఆ మాట వినపడ్డంతో ఆయన చెప్పినట్టే ఒక లూప్ తర్వాతింకోటి వెయ్యడం మొదలెట్టేడు.

తెరమీదపడ్డ షాట్సన్నీ చూసిన చిరంజీవి ఏం మాట్లాడకుండా కాస్సేపలాగుండిపోయేక కన్సోల్ రూమ్‌లో ఉన్న నన్ను పిల్చి, "కూర్చో," అంటూ తన పక్క సీటు చూపిస్తే కూర్చున్నాను.

"షూట్ జరిగేటప్పుడు నీ వాలకం చూసి ఈ కుర్రగాడు ఏం తీస్తాడో అని కొంచెం డౌటుపడ్డాను. కొన్నిసార్లు భయపడ్డాను కూడా. ఇప్పుడు చాలా హేపీగా వుంది. ఒరిజనల్ సినిమాలో షాట్స్ ఏమాత్రం ఫాలో అయినట్టు లేదుకదా..." అంటూ లేచి, "రేపట్నిం చొచ్చి చెపుతాలే డబ్బింగ్," అనేసి హుషారుగా వెళ్లి పోయేరు.

*



షూట్ చేసినంతవరకూ చిరంజీవి కారెక్టర్ డబ్ చేసుకుని హైదరాబాద్ నించి తిరిగొచ్చేక ఆవేళ ఆఫీస్ బాల్కనీలో కూర్చుని పక్కనే వున్న ఆ లేడీ టీచర్ ఇంటి వేపు చూస్తున్నాను.

బోల్డంత ఖాళీ స్థలముంది ఆ పాతకాలంనాటి డాబా యింటి ముందు.

హైదరాబాద్‌లో కమిట్ అవ్వని నారాయణరావు ఇల్లుగా దీన్ని వాడుకుంటే? ఇదే లొకేషన్లో తియ్యాల్సిన పాటొకటుంది గదా... శ్రీశ్రీగారు రాసిన ఆ పాట వింటూ ఆ ఎదురిల్లు చూస్తూ షాట్ డివిజన్ చెయ్యడం మొదలెట్టాను. దాంతోపాటు సీన్స్ కూడా.

ఇలా హోమ్‌వర్క్ జరుగుతుండగా ఆవేళ మధ్యాహ్నం ఆఫీసు నించెళ్లిపోయిన సత్యంగారు సాయంత్రం మళ్లీ వచ్చి, "చిరంజీవి డేట్లు ఎల్లుండి నించి వరసగా మూడురోజులిచ్చాడయ్యా వెంకన్న బాబుగారు," అన్నారు.

దాంతో ఈ పక్కింట్లో సీన్లూ సాంగూ చేద్దామను కుని ఆ టీచర్‌గారి పర్మిషనడగడానికి మా ఆఫీసు ఓనర్ సుందరబాబుగారి దగ్గర కెళ్లేను.

*

ఆవేళ్టినించే షూట్ అవ్వడంతో పొద్దుటే వచ్చేసి ఆఫీసులోకెళ్లకుండా ఆ పక్కింటి అరుగుమీద కూర్చున్న నేను, కాసేపటికి కారు దిగిన అన్నపూర్ణ చేతిలో వున్న ఆ పుస్తకం చూసి షాకయ్యేను.

అది నా మహల్లో కోకిల నవల.

నన్ను చూసి నవ్వుతా లోపలికొచ్చిన అన్నపూర్ణ గారు, "రాత్రినించీ చదువుతున్నాను. ఎక్కడా బోరు కొట్టడంలేదు," అంది.

"ఔనా?" అన్నాను.

"సినిమాకి పనికొచ్చే కథలాగుందే," అంది.

"నేనది మనసులోపెట్టుకు రాయలేదుగానీ చదివినోళ్లూ మీలాగే అంటన్నారు."

"మొత్తం చదివేసి చెప్తాను," అంటుండగా కారు దిగిన భవానీని చూసి, "ఈ అమ్మాయెవరూ కొత్తార్టిస్టా? వేషమేంటీ?" అంది.

"పేరు భవానీ. నారాయణరావుగారి చెల్లెలు వేషమేస్తుంది. ఇవాళే ఎంట్రీ," అంటుంటే దిగిపోయిన

మేకప్ చీఫ్ సత్యం, "ఎవర్ని ముందు రెడీ చెయ్యను?" అన్నాడు.

"తియ్యబోయే సీన్లో అందరూ ఉన్నారు," అన్న కాస్సేపటికే అంతా దిగిపోయేరు.

షూట్ మొదలైంది.

షాట్‌లో తను లేనప్పుడల్లా ఆ టీచరుగారి ఇంటెనకాలున్న జామచెట్టు కింద కూర్చుని మహల్లో కోకిల నవల చదవడంలో పడిపోతుందా అన్నపూర్ణ గారు.

సీనయిపోయేక మొదలయ్యే పాటలో వచ్చే ఒక మ్యూజిక్ బిట్‌కి వరసగా పిల్లిమొగ్గలెయ్యాలి హీరో. చిరంజీవి దగ్గరకెళ్లి చెపితే, "బాగుందిగానీ ఇది నిన్నే చెబితే ప్రాక్టీస్‌చేసొచ్చేవాడ్ని గదా?... అయినా ట్రై చేస్తాను," అంటా ప్లేబేక్ మిషన్ ఆపరేటర్‌తో ఒకటికి పదిసార్లు ఆ మ్యూజిక్ వేయించుకుని దానికి సింక్ చేస్తూ చాలా హెవీ ప్రాక్టీస్ చేసి, "చూద్దాం," అన్నారు.

షాట్ తీస్తుంటే మధ్యలో పాంటు కిస్తా దగ్గర చిరిగిపోయింది.

దాంతో, "కాస్ట్యూమర్ని పిల్చి కుట్టిస్తే ఇంకో టేక్ చేద్దాం," అన్నారు చిరంజీవి.

"వద్దండీ నాకు ఓకే," అన్నాను.

ఇంకెవరూ మాటాళ్లేదుగానీ ఆ నవల చదువుతా తలెత్తిన అన్నపూర్ణ, "ఇంకోసారి చేసినా ఇంత బాగా రాదేమో," అనేసి మళ్లీ చదువుకోడంలో పడిపోయింది.

మూడురోజుల్లో ఆ ఇంట్లో ప్లాన్ చేసిన వర్క్ అయిపోయింది. బయల్దేరతా నా దగ్గరకొచ్చిన అన్నపూర్ణ ముఖం అదోలా బాధగా వుంది.

"అలాగున్నారేంటీ ఉమగారూ," (అదావిడ ఒరిజినల్ పేరు) అన్నాను.

"నవల చదవడం అయిపోయింది. ఈ మహల్లో కోకిల నవల సినిమాకి చాలా బాగుంటది. హీరోయిను కోకిల వేషం వేసే అమ్మాయెవరోగానీ చాలా అదృష్ట వంతురాలు," అంటా నాకు బాగా దగ్గరగా వచ్చి, "ఆ యువరాజు చందర్ భార్య దయ కేరెక్టర్ నేనే చేస్తాను," అంది.

నవ్వేసిన నేను, "సినిమా తియ్యాలి గదా? తీద్దామని ఇంకా అనుకోడమే జరగలేదు," అన్నాను.

"తీస్తారు. తీద్దామని ఇప్పట్నుంచే అనుకోండి," అంటా కారెక్కెళ్లిపోయింది.

రషెస్ వచ్చేక ఈ పాట కూడా సింక్ చేసి ఎడిట్ చెయ్యడం జరిగిపోయింది. ఎడిటింగ్ రూమ్ కొచ్చేసిన నిర్మాతగారు మూవియోలాలో ఆ పాట చూసేస్తూ ఆయనకి నచ్చిన షాటొచ్చినప్పుడల్లా ఫ్రీజ్ చెయ్య మంటున్నాడు ఎడిటర్‌ని.

బాగా పొద్దుపోయేక కిందికి దిగుతుంటే హాల్లో ఉన్న చారుహాసన్ని చూసిన నాలో టెన్షను. ఎడిట్ చేసిన సినిమా చూస్తానని ఎక్కడంటాడోనన్న భయం.

మర్నాడు నన్ను కల్సిన సత్యంగారు, "ఎల్లుండి చిరంజీవి డేటు ఒక్కరోజు దొరికేలాగుందయ్యా ఏం తీస్తావ్?" అన్నారు.

కాసేపాలోచించిన నేను, "మేఘమా దేహమా పాట తీద్దాం," అన్నాను.

షాకయిన సత్యంగారు, "అంత మంచి పాట ఒక్కరోజులో తీస్తావా? హైదరాబాద్‌లో ఉన్న మండవ గోపాలక్రిష్ణకీ విషయం తెలిస్తే నిన్ను కొట్టడానికి ఫ్లైటెక్కొచ్చేస్తాడు," అన్నారు.

నవ్వేసిన నేను, "పకడ్బందీగా ప్లాన్ చేసు కుంటాను," అన్నాను.

"మూడు లొకేషన్లన్నావ్ కదయ్యా?"

"ప్రయత్నం చేద్దాం. ఎంతవరకూ అయితే అంత వరకూ అవుతుంది. ఆ డేట్‌గానీ దొరికితే ఆర్టిస్టుల్ని కొంచెం పొద్దుటే వచ్చెయ్యమని రిక్వెస్ట్ చెయ్యండి," అన్నాను.

రేపు షూట్ అనగా సినిమాటోగ్రాఫర్ హరి అను మోలు ఊళ్లో లేడని తెల్సింది. ఏం చేద్దాం అను కుంటున్న నాకు ఎమ్వీ రఘు గుర్తుకొచ్చేడు. 'నేను డైరెక్ట్ చేసే మొట్టమొదటి సినిమాకి నువ్వే కెమెరా మేన్‌వి,' అన్నాను. కానీ, ఈ సినిమాకలా జరగలేదు. రీజన్ ఆ రఘుకి చెపితే, 'పర్లేదులే,' అన్నట్టు నవ్వేసి, "పోనీ తర్వాత సినిమాకన్నా ప్రామిస్ చెయ్యి," అన్నాడు.

ఇదే రోడ్డు చివర్లో ఉన్న అతనింటికెళ్లి, "ఎల్లుండి షూట్ వుంది. నువ్వొచ్చి క్లాప్ చెయ్యాలి," అన్నాను.

"తప్పకుండా చేద్దాం వంశీ. ఎల్లుండి తెల్లవారు ఝామున నువ్వెక్కడికి రమ్మంటే అక్కడికొచ్చేస్తాను," అన్నాడా రఘు.

ఆ షూటింగ్ డే తెల్లవారురుఝామున లొకేషన్ కొస్తే, "గుడ్మార్నింగ్ వంశీ," అన్నమాట వినబడింది.

ఎవరా అని చూస్తే... ఆ చీకట్లోనే చిరునవ్వుతా చిరంజీవి.

షాకైన నేను, "ఏంటండీ అపుడే వచ్చేసేరేంటీ?" అన్నాను.

"వాహినీ స్టూడియో ఫోర్త్ ఫ్లోర్లో మూడింటిదాకా షూట్ జరిగిందయ్యా. నువ్వు పొద్దుటే రమ్మన్నట్టు తెల్సి ఇక పడుకోకుండా స్నానం చేసొచ్చేసేను," అనేటప్పటికి ఇంత కోపరేట్ చేస్తున్న మనిషికి చేతులెత్తి నమస్కారం చేసి, "మరి బయల్దేరదామా?" అన్నాను.

❇

నగరానికి చాలా దూరంగా ఉన్న ఆ తిరునీర్ మలై కొండమీద గుళ్లో మొదలెట్టినపాట మధ్యాహ్నం తర్వాత మణిమంగళం ఆ తర్వాత బొటానికల్ గార్డెన్స్. ఇలా మూడు షిఫ్టింగులు చేసి సన్సెట్ టైముకి పూర్తి చేసేటప్పటికి, "ఏంటీ! ఒక్కరోజులో పాటయి పోయిందా?" అన్నారు చిరంజీవి.

"ఔనండీ... మీదొక్కరోజే దొరికింది. అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవుతా తియ్యలేదుగదా?" అన్నాను.

"లేదు," అని సుహాసిని అంటుంటే ప్రొడ్యూసర్లు కూడా వచ్చేరక్కడికి.

"అయితే ఇంత ఫాస్ట్గా పనవడానికి మీ సహ




కారంతో పాటు ఈ ఎమ్వీ రఘు కూడా కారణం," అన్నాను.

❇

క్లైమాక్స్ సీన్లో ఆర్టిస్టులంతా ఉన్నారు. హాస్పిటల్ బెడ్మీద సుహాసిని చనిపోతే, 'గీతా' అంటా అరుస్తూ కిందపడిపోతాడు చిరంజీవి.

"ఈ సీను ఒక రాత్రంతా తియ్యాలి," అన్నాను.

'ఎల్లుండి రాత్రి పెట్టుకోమంటున్నాడా వెంకన్న బాబుగారు," అన్నారు సత్యంగారు.

ఆ ఎల్లుండి వచ్చేసింది.

రంగరాజపురం ఎన్టీ రామారావుగారి ఆఫీస్కి దగ్గర్లో కొత్తగా వచ్చిన కీబోర్డ్ ప్లేయర్ జాయ్ స్టూడియోలో షూట్. కెమేరామేన్ హరికి ఆ వేళ కూడా ఖాళీ లేకపోడంతో క్లేష్ చెయ్యడానికి రఘుని రిక్వెస్ట్ చేసేను. ఒరిజినల్ వెర్షనైన, 'పాలైవన సోలై'లో చాలా బాగా తీశారీ సీను. వాళ్ల షాట్ డివిజన్ ఫాలో అవుతున్నాను.

రాత్రి రెండు దాటింది.

'గీతా,' అని చాలా భయానకంగా అరుస్తా ఏడ్చే చిరంజీవి సోలో షాట్.

సెట్లో జనమంతా చాలా సైలెంట్గా ఉన్నారు. లైట్మెన్ కూడా ఎలాంటి చప్పుళ్లు, అరుపులూ లేకుండా పని చేస్తున్నారు.

షాట్ రెడీ చెప్పేడు రఘు.

పక్కగదిలో వున్న చిరంజీవిని పిలుద్దామని నేనే వెళ్లేటప్పటికి ఆ చిరంజీవి కళ్లనిండా నీళ్లు.

అతనిముందు కూర్చుని తలమీద చెయ్యేసి నిమురుతున్న స్టిల్ కెమెరా రాజేంద్రప్రసాద్, "ప్రాబ్లమ్స్ అందరికీ ఉంటాయి ఊరుకుందురూ," అంటు న్నాడు. అయినా వినకుండా ఏడుస్తున్న చిరంజీవి తెల్లచొక్కా తడిసిపోయింది.

అదంతా చూస్తున్న నాకు మాట పడిపోయింది. అసలేమయిందో అర్థంగావటంలేదు. వాళ్లతోపాటు నేనూ ఏడవాల్సిన పరిస్థితి. అడుగు ముందుకీ పడ్డం లేదు వెనక్కీ పడ్డంలేదు.

ఐపోలేదింకా...

www.digitaltimes.co

## What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner
facebook for business
Microsoft Gold Partner
DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**



శ్రీ అట్లూరి & జలపతి

# తెలుగు సినిమా 2021: పడిలేచిన కెరటం!

***కరోనా మొదటి వేవ్ నుంచి తేరుకొన్న చిత్రసీమ 2021ని ఘనంగా ప్రారంభించింది. అంతకుముందే ఓటిటిలో విడుదలైన నాని 'వి' చిత్రం 2021 జనవరి 1న థియేటర్లలోకి వచ్చింది. అలా నాని 'వి'తో మొదలైన 2021వ సంవత్సరం నాని మరో మూవీ 'శ్యామ్ సింగరాయ్' విడుదల వరకు అనేక మలుపులను చూసింది. శ్రీ విష్ణు నటించిన 'అర్జున ఫల్గుణ' 2021లో విడుదలైన ఆఖరి చిత్రం.***

సంక్రాంతికి వచ్చిన 'క్రాక్' సినిమాతో తెలుగు సినిమాకి వెలుగులు వచ్చాయి. దాదాపు మూడున్నర నెలలు పాటు మంచి విజయాలు దక్కాయి. కరోనా కాటు నుంచి తెలుగు సినిమా ఇక బయటపడినట్లే అని సంబరాలు చేసుకుంటున్న సమయంలో మరోసారి వేటు పడింది. రెండో లాక్‌డౌన్ వచ్చింది. ఏప్రిల్ మూడో వారంలో మొదలైన సినిమా బంద్ ఆగస్టు వరకు సాగింది.

అయితే, తెలుగు సినిమాకి నిజమైన భారీ విజయాలు మాత్రం డిసెంబర్‌లోనే దక్కాయి. ఒకే నెలలో అఖండ, పుష్ప వంటి సంచలన భారీ విజయాలు వచ్చాయి. ఈ రెండు సినిమాలు అమెరికా నుంచి అమలాపురం వరకు, కరీంనగర్ నుంచి కాన్‌బెర్రా వరకు ఒకే రీతిలో కలెక్షన్ల జాతర చూపించాయి.

మధ్యలో డైరెక్ట్‌గా ఓటిటిలోనే సినిమాలు విడుదల చేశారు కొందరు హీరోలు. వెంకటేష్, నాని వంటి పేరొందిన స్టార్స్ కూడా థియేటర్లను కాదనుకొని ఓటిటి వేదికలపైకి వచ్చారు. మొత్తమ్మీద, వరుసగా రెండో ఏడాది కూడా కరోనా వల్ల తెలుగు సినిమా ఇబ్బంది పడింది. అయితే, దేశంలో మిగతా పరిశ్రమలతో పోల్చితే మన తెలుగు చిత్రసీమ తొందరగా కోలుకొంది. ఎన్నో భారీ విజయాలు కూడా దక్కాయి.

మొత్తమ్మీద, 2021లో కాసుల సవ్వడి వినిపించిన చిత్రాలేంటో చూద్దాం.

**పుష్ప**

తెలుగునాట యావరేజ్ మూవీ ఇది. కానీ ఇతర భాషల్లో, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన మొత్తం వసూళ్లు కలిపితే... 2021లో అత్యధిక వసూళ్లు అందుకున్న మూవీగా పుష్ప నిలుస్తుంది. ఓవర్సీస్‌లో ఇప్పటికే 2 మిలియన్ డాలర్ క్లబ్‌లోకి చేరిన ఈ సినిమాకు ఇంకా వసూళ్లు వస్తున్నాయి. అటు బాలీవుడ్‌లో కూడా ఈ సినిమా హిట్టవ్వడం, బన్నీని పాన్ ఇండియా స్టార్‌ను చేసింది.

హిందీలో ఈ సినిమా దాదాపు 50 కోట్ల రూపాయల వసూళ్లు అందుకునేలా ఉంది. తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో కన్నా హిందీలో భారీ విజయం అందుకోవడం విచిత్రం, అనూహ్యం.

పుష్పతో సుకుమార్-బన్నీ కాంబినేషన్ పై మరింత క్రేజ్ పెరిగింది. వీళ్లతో దేవిశ్రీప్రసాద్ కలిస్తే మేజిక్ గ్యారెంటీ అనే బ్రాండ్ వచ్చేసింది. సమంత



చేసిన ఊ అంటావా... అనే ఐటెం సాంగ్ దీనికి మరో బెస్ట్ ఎగ్జాంపుల్‌గా నిలిచింది. అటు రష్మిక కూడా మరోసారి తన గోల్డెన్ హ్యాండ్ సెంటిమెంట్‌ను పుష్పతో కంటిన్యూ చేసింది. కొత్త ఏడాదితో ఈ బ్యాచ్ మొత్తం పుష్ప-2తో హంగామా చేయబోతోంది.

### వకీల్ సాబ్

2021 ప్రథమార్థంలో విడుదలైన అగ్ర కథా నాయకుడి చిత్రం... వకీల్ సాబ్. దాదాపు మూడేళ్ల తర్వాత పవన్‌కళ్యాణ్ నటించిన సినిమా కావడం వల్ల సినిమాపై విపరీతమైన హైప్ వచ్చేలా చేసింది. ఏప్రిల్ 9న విడుదలైన వకీల్ సాబ్ కళ్లు చెదిరే ఓపెనింగ్స్ పొందింది. అయితే, మొదటి వారం తర్వాత కరోనా రెండో వేవ్ పెరగడంతో జనం థియేటర్ల వైపు రావడం మానేశారు. ఆ విధంగా ఈ సినిమా కలెక్షన్లపై ప్రభావం చూపింది. అయినప్పటికీ, కరోనా తాకిడిలోనూ పవన్ కళ్యాణ్ సినిమాకి 100 కోట్లపైనే వసూళ్లు రావడం విశేషమే. సింగిల్ లాంగ్వేజ్ కింద చూసుకుంటే, ఈ ఏడాది అతిపెద్ద హిట్ వకీల్ సాబ్.

కెరీర్‌కు గ్యాప్ ఇచ్చినా పవన్‌కల్యాణ్ క్రేజ్‌కు గ్యాప్ రాలేదని నిరూపించింది వకీల్ సాబ్. వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పవర్ ఫుల్ లాయర్‌గా కనిపించాడు పవన్‌కల్యాణ్. ఈ సినిమాను తన కెరీర్‌లో ప్రత్యేకంగా భావిస్తాడు నిర్మాత దిల్ రాజు. ఎందుకంటే, పవన్‌తో సినిమా చేయాలనే తన 2 దశాబ్దాల కలను వకీల్ సాబ్ తో నెరవేర్చుకున్నాడు ఈ స్టార్ డైరెక్టర్. అటు వేణుశ్రీరామ్‌ను కూడా మరోసారి లైమ్ లైట్లోకి తీసుకొచ్చింది ఈ మూవీ.

### అఖండ

బాలకృష్ణ కెరీర్‌లో నంబర్ వన్ హిట్. 4 వారాలకు పైగా ఆడడం విశేషం. అమెరికాలో కూడా వన్ మిలియన్ డాలర్స్ పొందింది. దాదాపు 65 కోట్ల



వసూళ్లు అందుకుంటుంది అని అంచనా.

బాలయ్య-బోయపాటి శ్రీను కాంబినేషన్‌కు తిరుగులేదని మరోసారి నిరూపించింది అఖండ. ఇంతకుముందు వీళ్లిద్దరూ కలిసి సింహా, లెజెండ్ సినిమాలు చేశారు. ఇప్పుడు అఖండతో హ్యాట్రిక్ కొట్టారు. అటు నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి, హీరోయిన్ ప్రగ్యా జైశ్వాల్ కూడా ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న విజయాన్ని ఈ సినిమాతో అందుకున్నారు. తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాను నెక్ట్స్ లెవెల్లో నిలబెట్టింది.

### ఉప్పెన

2021లో అత్యధిక లాభాలు తెచ్చిన రెండు సినిమాల్లో ఒకటి... ఉప్పెన. కొత్త హీరో, కొత్త హీరోయిన్, కొత్త దర్శకుడు... 15 కోట్ల బడ్జెట్. విడుదలకు ముందు ఎంతో రిస్క్ అనిపించిన ఈ చిత్రం రిలీజ్ తర్వాత అన్ని అంచనాలను తలకిందులు చేసింది. దాదాపు 60 కోట్లు కలెక్ట్ చేసింది. ప్రేమించిన అమ్మాయి కారణంగా తన పురుషాంగం కోల్పోయిన ప్రేమికుడి త్యాగం, తన ప్రియుడి కోసం అమ్మాయి చేసే తెగింపు... జనాల్ని ఆకట్టుకుంది. దేవిశ్రీప్రసాద్ తన సంగీతంతో ప్రాణం పోశారు. సుకుమార్ స్క్రీన్ ప్లే, కొత్త దర్శకుడు బుచ్చిబాబు దర్శకత్వం, కొత్త హీరో వైష్ణవ్ తేజ్ యాక్టింగ్, కొత్త భామ కృతి శెట్టి అందాలు కుర్రకారుని ఆకట్టుకున్నాయి.

### క్రాక్

2021లో మొదటి హిట్టు ఇది. రవితేజ, శృతి హాసన్ జంటగా నటించిన ఈ సినిమాకు గోపీచంద్ మలినేని దర్శకుడు. క్రాక్ విడుదలకు ముందు రవితేజ ఖాతాలో 4 ఫ్లాపులున్నాయి. అయినప్పటికీ సంక్రాంతి పోటీలో నిలబడి గెలిచింది ఈ మూవీ. దాదాపు 40 కోట్ల రూపాయల వసూళ్లు వచ్చాయి. కథలో కొత్తదనం లేదు కానీ తన నెరేషన్‌లో మంచి పట్టు చూపించాడు గోపీచంద్. పోరాట సన్నివేశాలు, తిక్క పోలీసు అధికారిగా రవితేజ నటన, వరలక్ష్మి శరత్ కుమార్, సముద్రఖనిల విలనిజం, సినిమాటోగ్రఫీ కలిసొచ్చిన అంశాలు.




## లవ్ స్టోరీ

శేఖర్ కమ్ముల సెన్సిబిలిటీస్‌ను మరోసారి చాటి చెప్పిన సినిమా లవ్ స్టోరీ. ఈసారి 2-3 సామాజికాంశాల్ని కూడా టచ్ చేస్తూ, నాగచైతన్య లాంటి ఇమేజ్ ఉన్న హీరోను పెట్టి లవ్ స్టోరీ అనే సినిమా తీశాడు కమ్ముల. ఓవైపు నాగచైతన్యలాంటి స్టార్, మరోవైపు సాయిపల్లవిలాంటి పెర్ఫార్మర్ ఉండడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. అటు మేకర్స్ కూడా సినిమాపై నమ్మకంతో, కరోనావల్ల ఎన్నిసార్లు వాయిదా పడినప్పటికీ అంతిమంగా థియేటర్లలోనే రిలీజ్ చేసి హిట్ కొట్టారు. ఈ సినిమా 35 కోట్ల రూపాయల షేర్ రాబట్టింది.

ఫ్లాపులు తగ్గి, మినిమం గ్యారెంటీ హిట్స్ అందుకుంటున్న నాగచైతన్య లవ్ స్టోరీతో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. సెన్సిబుల్ స్టోరీస్‌కు, ప్రేమ కథలకు టాలీవుడ్‌లో తనకు మించిన ఆప్షన్ ఎవ్వరూ లేరనిపించుకున్నాడు ఈ అక్కినేని హీరో. ఇవన్నీ ఒకెత్తయితే.. పవన్ అందించిన సంగీతం మరో ఎత్తు. సారంగదరియా పాట రిలీజ్‌కు ముందే పెద్ద హిట్టయింది. యూట్యూబ్‌ను ఓ ఊపు ఊపింది. ఇలా ఎన్నో హంగులతో వచ్చిన లవ్ స్టోరీ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తోపాటు యూత్‌ను బాగా ఆకట్టుకుంది.

## జాతిరత్నాలు

ఈ ఏడాది అతిపెద్ద విజయాల్లో ఒకటి... జాతిరత్నాలు. కామెడీతో కాసుల వర్షం కురిపించిన సినిమా ఇది. అటుఇటుగా 4-5 కోట్ల బడ్జెట్‌లో తీశారు. వచ్చిన వసూళ్లు మాత్రం అమాంతం 40 కోట్లు. అంటే పదింతలు లాభం అన్నమాట. తీసిన వారికి, కొన్న వారికి వచ్చిన లాభాన్ని బట్టి చూస్తే... 2021లో అతి పెద్ద విజయం జాతిరత్నాలదే. నవీన్ పోలిశెట్టి, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో యువ దర్శకుడు అనురాగ్ రూపొందించిన జాతిరత్నాలు పూర్తిస్థాయి హాస్య చిత్రం. ఆద్యంతం నవ్వులే. కథగా, కథనంగా పెద్ద మార్కులు సంపాదించుకోలేదు కానీ నవ్వుల విందు పంచింది. స్వప్న సినిమాపై స్వప్న దత్, ప్రియాంక నిర్మించిన మూవీ ఇది.



## శ్యామ్ సింగరాయ్

హీరో నాని కెరీర్‌లో డిఫరెంట్ మూవీ చెప్పమంటే ముందు వరుసలో ఉంటుంది శ్యామ్ సింగరాయ్ సినిమా. రెండు డిఫరెంట్ గెటప్స్‌లో నాని చేసిన ఈ సినిమాకు రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ సినిమా క్రిటిక్స్ నుంచి అక్కడక్కడ విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, మొత్తంగా ఓ మంచి చిత్రంగా థియేటర్లలో కొనసాగుతోంది. అటు సంక్రాంతి సినిమాలకు ముందు, ఇటు పుష్ప సినిమా తర్వాత వచ్చిన శ్యామ్ సింగరాయ్‌కి ఉన్న బాక్సాఫీస్ స్పేస్ చాలా తక్కువ. ఈ మినిమం గ్యాప్‌లోనే ఈ సినిమా ఎంత ఆర్జిస్తుందనేది చూడాలి.

## మాస్టర్

విజయ్ నటించిన డబ్బింగ్ సినిమా ఇది. ఖైదీ ఫేమ్ విజయ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పెట్టిన పెట్టుబడి సంపాదించుకుంది. విజయ్ గెటప్‌కు మంచి పేరు రావడం, రిలీజ్‌కు ముందే అనిరుధ్ అందించిన పాటలు సూపర్ హిట్టవ్వడంతో మాస్టర్ పై అంచనాలు పెరిగాయి. దీనికితోడు తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా తెలిసిన విజయ్ సేతుపతి ఇందులో విలన్‌గా నటించడం సినిమాకు మరింత బజ్ తీసుకొచ్చింది. అలా భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా, గతంలో విజయ్ నుంచి వచ్చిన తుపాకి, అదిరింది అనే సినిమాల రేంజ్‌లో పెర్ఫార్మ్ చేయనప్పటికీ.. బ్రేక్ ఈవెన్ సాధించింది.




### 30 రోజుల్లో ప్రేమించడం ఎలా?

బుల్లితెరపై బాగా ప్రజాదరణ పొందిన ప్రదీప్ మాచిరాజు హీరోగా నటించిన మొదటి సినిమా ఇది. సినిమాలో నీలి నీలి ఆకాశం... అనే పాట విపరీతంగా వైరల్ అయింది. ఆ పాట పుణ్యమా అని మంచి కలెక్షన్లను రాబట్టుకొంది. మరీ ముఖ్యంగా నైజాంలో ఈ సినిమా ఊహించని విధంగా హిట్టయింది. పెట్టిన పెట్టుబడికి మించి వచ్చింది. అమృతా అయ్యర్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందించాడు.

### జాంబీరెడ్డి

జాంబీ రెడ్డిని కూడా చిన్న చిత్రాల్లో మంచి విజయంగా చెప్పుకోవచ్చు. తెలుగులో ఇది మొదటి జాంబీ సినిమా. కథ, కథనాల్లో ఉన్న కొత్తదనం వల్ల మొదటిరోజు ఓపెనింగ్ సంపాదించుకొంది. తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తీసిన జాంబీ రెడ్డి దాదాపు 5 కోట్లు కలెక్ట్ చేసింది. టీవీల్లో కూడా ఈ సినిమా మంచి విజయాన్నందుకుంది. జాంబీ కాన్సెప్ట్‌కు కామెడీ యాడ్ చేయడం ఈ సినిమా స్పెషాలిటీ.

### నాంది

అల్లరి నరేష్ అంటే హాస్యం. కామెడీ చిత్రాల హీరోగా పేరొందిన నరేష్ పూర్తి వైవిధ్యమైన నటన చూపిన చిత్రం నాంది. కొత్త దర్శకుడు విజయ్ కనకమేడల తీసిన నాందికి విమర్శకుల ప్రశంసలు లభించాయి. సినిమా వసూళ్ల పరంగా కూడా మెప్పించింది. నరేష్‌కి హీరోగా బాగా పేరు తెచ్చింది. అపజయాల నుంచి బయటపడేసింది.

### ఎస్‌ఆర్ కళ్యాణమండపం

లాక్ డౌన్ తర్వాత హిట్టయిన మొదటి చిత్రంగా గుర్తింపు తెచ్చుకుంది ఎస్ఆర్ కళ్యాణమండపం. దాదాపు 5 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా కళ్లముందే బ్రేక్ ఈవెన్ సాధించి హిట్ అనిపించుకుంది. కిరణ్ అబ్బవరం ఈ సినిమాలో హీరో. దీనికి కథ కూడా అతడే అందించడం విశేషం. ప్రియాంక జవాల్కర్ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాతో కిరణ్ అబ్బవరం టాలీవుడ్‌లో హీరోగా సెటిల్ అయిపోయాడు.

### రాజరాజ చోర

ఈ ఏడాది ఊహించని విజయం సాధించిన సినిమాల్లో మొదటి వరుసలో ఉంటుంది రాజరాజ చోర. శ్రీవిష్ణు హీరోగా నటించిన ఈ సినిమా రిలీజ్ టైమ్‌లో పదిరోజుల పాటు టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా మారింది. హసిత్ గోలి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యాడు. ఓ దొంగ చుట్టూ అల్లిన ఈ కథలో చాలా లేయర్స్ కనిపిస్తాయి. చివరిగా సినిమా ఎమోషనల్‌గా ముగుస్తుంది. సునయన, మేఘా ఆకాష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా తక్కువ ప్రీ-రిలీజ్ బిజినెస్ చేసి, లాభాలు ఆర్జించి పెట్టింది.

### కొన్ని యావరేజ్ చిత్రాలు

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమా యావరేజ్ చిత్రాల్లో ఒకటి. లాంగ్ గ్యాప్ తర్వాత బొమ్మరిల్లు భాస్కర్ డైరక్ట్ చేసిన ఈ సినిమా అఖిల్‌కు ఊపిరినిచ్చింది. పూజా హెగ్డే అందాలు, గోపీసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై వచ్చిన ఈ సినిమా డిస్ట్రిబ్యూటర్లకు సేఫ్ వెంచర్ అనిపించుకుంది.

సెకెండ్ లాక్‌డౌన్ తర్వాత ఓపెనింగ్ సాధించిన తిమ్మరుసు కూడా ఉంది. సత్యదేవ్ హీరోగా నటించిన ఈ సినిమా మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కింది. క్రిటిక్స్ నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టినప్పటికీ ఓవరాల్‌గా సేఫ్ వెంచర్ అనిపించుకుంది ఈ మూవీ. ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్ బ్యానర్లపై తెరకెక్కిన ఈ సినిమాకు శరణ్ కొప్పిశెట్టి దర్శకుడు. ప్రియాంక జవాల్కర్ హీరోయిన్‌గా నటించింది.

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో గౌరి రోణంకి డైరక్షన్‌లో తెరకెక్కిన సినిమా పెళ్లిసందడి. ఈ సినిమాతో శ్రీకాంత్ తనయుడు రోషన్ రీఎంట్రీ ఇచ్చాడు. శ్రీలీల హీరోయిన్‌గా పరిచయమైంది. ఆమె అందాలు కుర్రకారుని బాగా ఎట్రాక్ట్ చేశాయి. కేవలం ఆమెవల్లనే బి, సి సెంటర్లలో ఈ సినిమాకి వసూళ్లు వచ్చాయనే టాక్ కూడా వచ్చింది. కీరవాణి సంగీతం అందించిన ఈ సినిమా కూడా 2021లో మెరిసింది.



# కొసరి పాటలు కొసరాజు

**కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్త్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీతప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.**

**కొసరాజు రాఘవయ్యగారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు' సినిమాతో గానీ జరగలేదు.'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారితీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.**

**మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.**

## అన్నట్టు ఇవీ ఉన్నాయి - ఆఖరు భాగం

***అన్ని మంచి విషయాలూ చివరికి ఎప్పడో ఒకప్పుడు అగిపోక తప్పదు అని ఒక ఆంగ్ల నానుడి ఉంది. కొసరాజు రాఘవయ్య చౌదరిగారి చలనచిత్ర గేయాల గురించిన వ్యాసాల్లో ఇది చివరిది. మొదటి వ్యాసం 2018 ఫిబ్రవరిలో వ్రాశాను. చివరి వ్యాసం 2022 జనవరితో పూర్తవుతోంది. అంటే మొత్తం నాలుగేళ్ల పాటు కొసరాజు పాటలతో నా ప్రయాణం సాగింది.***

***చిన్నతనంనుండీ సినిమా పాటలు విపరీతంగా ఇష్టపడి, తొలుత పుంభావసరస్వతి వేటూరినీ, జాడ్యం ముదిరిన తర్వాత ఆదిసినీ కవిత్రయం అనదగ్గ సముద్రాల, మల్లాది, పింగళి కవులనూ, ముందు మహాకవులై తరవాత సినీరంగంలో ప్రవేశించి సుసంపన్నం చేసిన శ్రీశ్రీ , కృష్ణశాస్త్రిలనూ ఆరాధించి, ఆరుద్ర, సినారె, దాశరథి, ఆత్రేయలను అభిమానించి పలవరించే మోజుల్లో, కొసరాజు తెలిసినా నిజంగా తెలియని రోజుల్లో అనుకోకుండా కొన్న డా॥ నల్లూరి రామారావు గారి సిద్ధాంత గ్రంథం 'కొసరాజు కవితావైభవం' ఒకసారి నిలబెట్టి ఆలోచించేలా చేసింది. పాట అంటే నాకున్న అభిప్రాయాలను సవాల్ చేసింది. మళ్లీ ఓ పదేళ్లకి శ్రీ గొర్తి సాయిబ్రహ్మానందంగారు తానా పత్రికకోసం ఏవైనా వ్రాయమని అడిగినప్పడు కాకతాళీయంగా కొసరాజు మీద మొదటి వ్యాసం వ్రాయటం జరిగింది. తరవాత కథ ఈ ధారావాహిక చదువుతున్న వారికి తెలిసిన విషయమే.***

***రామారావుగారికీ, బ్రహ్మానందంగారికీ, సర్వాంగసుందరంగా ఏనెలకానెల డీటీపీ చేసి చదువరుల కందించిన అక్షర సీతగారికీ, 'మంచి పుస్తకం' సురేశ్‌గారికీ, తానాపత్రిక బృందానికీ, పాఠకులకూ నా కృతజ్ఞతాంజలులు.***

సంప్రదాయ సంగీతం మౌలికంగా భక్తిమార్గ సుబోధకం. అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు వంటి వాగ్గేయకారులు వేలాది వైవిధ్యభరితమైన గీతాలు రచించినా, క్షేత్రయ్య మధురభక్తి తన పాటల్లో నిక్షిప్తం చేసినా, జావళీల సంప్రదాయంలో శృంగారం ఉద్దీపించినా అన్నింటికీ అంతఃస్సూత్రం స్థూలంగా భక్తి, ముక్తి అని చెప్పుకోవచ్చు.

పద్యనాటకాలు పురాణగాథలను ఆధారం చేసుకున్నాయి.

లలిత సంగీతం భావకవులు ప్రధానంగా ఉపయోగించిన ప్రేమ, ప్రకృతి, భక్తి, దేశభక్తి, జాతి జాగృతి మొదలైన జనరంజకమైన అంశాలకు పెద్దపీటవేసి కొత్త దనాన్ని తీసుకొచ్చింది.

ఎన్నో సంప్రదాయాల సమాహారంగా వచ్చిన

సినిమా మాధ్యమం పై విషయాలను తనలో ఇముడ్చు కుంటూ, పాశ్చాత్య ధోరణులను కూడా స్వీకరిస్తూ పాట పరిధిని విస్తృతం చేసింది.

ఈ నేపథ్యంలో సహస్రాబ్దాలుగా ప్రజల నాల్కలపై నాట్యమాడిన జానపదగీతులను చలనచిత్ర గేయాల్లో ఆకర్షణీయంగా, సకల జనరంజకంగా, విశృంఖలంగా ప్రవేశపెట్టిన విప్లవాత్మక కవి 'కవిరత్న' కొసరాజు రాఘవయ్య.

తెలుగు జనజీవన హృదయస్పందనం అక్షరాకృతి దాల్చిన దేశి సంప్రదాయం కొసరాజు, జాలాది, ప్రస్తుతం అశోక్ తేజ వంటి రచయితల వల్ల నేటి తరాలకు కొంతైనా అంది వచ్చింది.

భావాంబర వీధులలో విహరించే సినిమాపాటను భూమార్గం పట్టించిన కొసరాజు వ్రాసినటువంటి వ్యంగ్య, హాస్య, అధిక్షేప గీతాలు ముందుగానీ తర్వాత గానీ ఎవరూ వ్రాయలేదు.

ఇవన్నీ చాలదన్నట్టు కాదేదీ కవితకనర్హం అన్న కవివాక్యాన్ని కాదేదీ (సినిమా) పాటకనర్హం అన్న విధంగా సార్థకం చేసి లౌకిక జీవితంలోని అనేక వస్తువులపై పాటలల్లటంలో కొసరాజు చేసిన సేద్యం అనన్య సామాన్యం. గతంలో సిగరెట్, పేకాట, ఇల్లరికం, నాటు మందులు, అత్తర్, డ్రై క్లీనింగ్, ఇస్త్రీ మొదలైన వాటిపై ఆయన పాటలు చూశాం. ఈ కోవలోనివి మరికొన్ని పాటలను చూద్దాం.

శంభూ ఫిలిమ్స్ వారి నమ్మినబంటు (1961) సినిమాకు రాజేశ్వరరావు స్వరపరచిన చెంగు చెంగునా, పొగరుమోతు పోట్లగిత్త వంటి పాటలు ఇంతకు ముందు చూశాం.

ఇందులో ఒక టోపీ పాట, ఒక జవ్వాది పాట కూడా కొసరాజు వ్రాశారు. తమిళ వెర్షన్‌కు వ్రాస్తున్న ఉడుమలై నారాయణకవితో సరిపడక రాజేశ్వరరావు తప్పుకుంటే, ఈ రెండు పాటలకూ మాస్టర్ వేణు హుషారైన సంగీతం చేశారు.

లండన్ నుంచి వచ్చి ఇండియాకు వేసినది, తెల్లవాడు మెచ్చింది వెళ్లిపోతూ ఇచ్చినది టోపీ అని



నాజూకు తెచ్చు టోపీ - నాతోటే వచ్చు టోపీ
నా టోపీ పోయిందా - నా పరువే గోయిందా ॥నా॥

పట్నంలో కొన్నదీ - పైసాలు తిన్నదీ
దర్జాగ వున్నదీ - తైతక్కమన్నదీ
లండన్‌లో చేసిందీ - ఇండియాకు వేసిందీ
తెల్లవాడు మెచ్చిందీ - వెళ్లిపోతూ ఇచ్చింది ॥నా॥

తెలివున్నా లేకపోయినా - తలకాయే సున్నాయైనా
పప్పులోకి ఉప్పులాగా - కాఫీకి కప్పులాగా
నా కంటికి రెప్పలాగా నన్నెప్పుడు వదలని టోపీ
ఎవడిచేత చిక్కిందో - ఎవడి నెత్తికెక్కిందో
ఏమి సేతు గోవిందా - ఎందుబోదు గోవిందా ॥నా॥

బ్రిటిష్ వాళ్ల మోసాల్ని తలుస్తూ వ్రాసిన టోపీ పాట మాధవపెద్ది పాడారు.

దేవయ్య, లక్ష్మి (రేలంగి, సావిత్రి) రామలక్ష్మణులను (సావిత్రి పెంచుకున్న ఎడ్లను) కాపాడటం కోసం వచ్చి పాడే జవ్వాది పాటలో జవ్వాది గురించిన పంక్తులు చాలా బాగుంటాయి.

ఈ చిత్రమైన, కైపుపుట్టు, జాతిపున్గు, గోలుకొండ జవ్వాది కోరాపుట్టి అడవులలోని (కోరాపుట్ ఒడిసాలోని ఒక అటవీ ప్రాంతం) జవాది పిల్లి దగ్గర నుంచి సాధించడం కొసరాజు వర్ణించిన విధానం చూడండి. పాచ్ఛావులు అంటే పాదుషాలు. సావిత్రి, రేలంగి యుగళం ఒక విశేషమైతే మాధవపెద్దితో పోటాపోటీగా పి. లీల ఈ పాటను అమోఘంగా పాడటం మరో విశేషం.

ఈ సిగిరెట్టుతో ఆంజనేయుడు లంకాదహనం చేశాడు అని సరదాగా వ్రాసినట్టే, ఒక తాయెత్తు వల్లే



ఏ ఘుమ ఘుమ ఘుమ ఘుమాయించు
గోలుకొండ జవ్వాదీ
వాసన చూస్తే చాలు - వలపు పుట్టు జవ్వాదీ
హై ఝుమ ఝుమ ఝుమ ఝుమాయించు
జాతిపున్గు జవ్వాదీ
గాలి సోకితే చాలు కైపు పుట్టు జవాదీ
హై ఝుమ ఝుమ ఝుమ - హై ఘుమ ఘుమ ఘుమ
హై ఘుమా హై ఘుమా - హై ఝుం హై ఝుం
కోరాపుట్టి అడవులన్ని కుదిలించానయ్య -
నే కదిలించానయ్యా
పొదలో జవ్వాది పిల్లి భోక్కు రన్నదయ్యా
నే వుచ్చులెన్నొ వేసీ - అహ మచ్చుమందు పోసీ
కాపేసి - కన్నేసి పడదోసి పట్టేసి
నే చెవులు పిండి సాధించిన చిత్రమైన జవాదీ జవాదీ
కొండపల్లి గుట్టలన్ని పారజూస్తినయ్య నే దారిగాస్తినయ్య
చిరత గండులాగ అదీ ఉరిమి చూచెనయ్యా
ఆ దెబ్బగాచుకొంటీ - పెడబొబ్బ కదురుకొంటీ
అటు దిరిగి ఇటు ఒరిగి అబ్బోఅబ్బో అయ్యో అయ్యో
అదుముకొని తెచ్చుకొన్న అలవికాని జవాది ॥హై॥
బడే బడే పాచ్చావులు మెచ్చుకున్నారయ్యా
అహ రాజులు వూసేదీ
మహరాణులు రాసేదీ
ఒహొ రండి చూడండీ
వాడండి చౌకండీ
ఇది మావద్దే దొరుకునయ్య - మంచి రకం సరుకయ్య
జవ్వాదీ ॥హై॥

ఆయన సంజీవిని తేగలిగాడని, దానివల్లే దేవతలకు అమరత్వం వచ్చిందని నిర్ధారించిన- సాలూరి హనుమంతరావు సంగీతంలో మాధవపెద్ది పాడిన- తాయెత్తు పాట, విక్రమ్ ప్రొడక్షన్స్ వారి చంద్రహాస సినిమాలో ఉంది. తెనాలి రామకృష్ణ (1956), అమరశిల్పి జక్కన (1964) వంటి సినిమాలు తీసిన బి. ఎస్. రంగా ఈ సినిమాను కన్నడ, తెలుగుభాషల్లో 1965లో నిర్మించారు.

ఈ తాయెత్తు పాట కొన్ని లైన్లు చూడండి.

అద్దిరి బన్నా తాయెత్తూ ఇది
ఆంజనేయుని తాయెత్తు - వీ
రాంజనేయుని తాయెత్తు - భజరంగబలీ తాయెత్తూ
దేవతలంతా దీని మహిమచే
చావక నిలిచిన తాయెత్తు ॥అద్దిర॥
బక్కపీనుగూ దీన్ని కట్టుకొని
ఉక్కుపిండమై పోతాడోయ్
కొండను యెత్తి కిందికి గొడితే
కుండలాగ అది పగలాలోయ్
మట్టికుండలాగ అది పగలాలోయ్ ॥అద్దిర॥
సప్తసముద్రాల్ దాటడానికే
సత్తువ యిచ్చిన తాయెత్తు
సంజీవిని పెకలించి తెచ్చుటకు
సాధనమౌ యిది నా సొత్తు ॥అద్దిర॥




దేవీ ఆర్ట్ వారి ధనవంతులు గుణవంతులు (1974) సినిమాకోసం కొసరాజు అందరి అభిమాన చిరుదిండి పకోడీ మీద ఒక పాట వ్రాశారు. దీనిలో కూడా కొన్ని లైన్లు చూడండి.

ప్రయాణీకుల దగ్గర నుంచి బడాబడా నాయకుల వరకూ పకోడీ మీద ప్రేమ ఉండటం ఈరోజుకీ ఉంది. చిల్లరలేక, డబ్బులుండీ కొనలేక పడే




*పకోడి పకోడి! గరం గరం పకోడి* ॥పకోడి॥
*తాజాగా చేసింది తక్కువ ధర కమ్మేది* ॥పకోడి॥

*ఉల్లిపాయలో కలిపి ఉడికించిందీ!*
*పచ్చిమిరపకాయలతో పట్టించిందీ*
*అల్లంముక్కలతోటి తయారైనదీ*
*అచ్చమైన అసలు ఆవునేతి సరుకిదీ* ॥పకోడి॥

*రైలు ప్రయాణీకులకూ రక్షణే యిదీ*
*ఆకలి నణగించే దివ్యౌషధం యిదీ।*
*తింటుస్త్రంటే పక్కవాళ్ల నోరూరేనూ*
*చిల్లర లేనోళ్లపనీ చికాకయ్యేనూ*

*మంత్రిగారు మొన్న యిక్కడ మకామేశారూ*
*మహామంచి సరుకని పేరు విన్నారూ*
*టీపార్టీలోకి ఇదే తెమ్మన్నారు*

అవస్థ గురించిన ప్రస్తావన గమనార్హం.

హిందీ జంజీర్ ఆధారంగా తెలుగులో 1974లో తీసిన నిప్పులాంటి మనిషిలో కత్తులు సానపెట్టే పాట హీరోయిన్ లతది (హిందీలో జయబాధురి పాత్ర). ఆమె (సుశీల కంఠంతో) పాడే కత్తికి సాన పాట కొసరాజు వ్రాసిందే.

ఇంకా ఈ కాలపు పిల్లలు (1976) సినిమా కోసం 'లారీలారీ లేలాండ్ లారీ' అన్న లారీ పాట వ్రాశారు కొసరాజు. ఇది లారీల గురించి కన్నా లారీ డ్రైవర్ల గురించి చెబుతుంది.

ఇందులోని 'లోడేసుకొచ్చాడు సోగ్గాడు భలే జోరు మీదున్నాడు' అన్న లైన్లు చూస్తే 1979లో వచ్చిన డ్రైవర్ రాముడు సినిమా కోసం ఆత్రేయ వ్రాసిన 'లోడేసుకు వచ్చాడు మోజు తీర్చే మొనగాడు' అన్న మాటలకు ఇన్స్పిరేషన్ ఈ పాటేనా అనిపిస్తుంది.

*సానోయ్ సానా - కత్తికి సానా మీ కత్తికి సానా*
*చురకత్తికి సానా ఓరయ్యో! పెడతా సానా*
*ఎయ్ ఎయ్ ఎయ్ ఓలమ్మీ పెడతా సానా* ॥కత్తికి॥

*బండబారిన మొండి కత్తులనూ బైటపెట్టండయా*
*ఆ ఆ కన్నుచెదర - గుండెలదరా పదును పెడతానయ్యా*
*పదును బలె పదునూ అరె తస్సాచెక్కా* ॥కత్తికి॥

*కూరగాయల తరిగిపోస్తే మీ నోరు వూరేనయ్యా*
*ఆ పచ్చిరౌడీ పైనబడితే తుక్కు రేపేనయా - హోయ్*
*చూడు! నువ్ వాడు అరె తస్సాచెక్కా* ॥కత్తికి॥

*కూరగాయల తరిగిపోస్తే - మీ నోరు వూరేనయ్యా*
*ఆ పచ్చిరౌడీ పైనబడితే తుక్కు రేపేనయా హోయ్*
*చూడు నువ్ వాడు అరె తస్సాచెక్కా*
*పాతకత్తికీ సానా అరె జాతి కత్తికీ సానా*
*పసందుగా నే పెడతా నా పనితనమ్ము చూపెడతా*
*తెలుసా నీకు తెలుసా అరే తస్సాచెక్కా* ॥కత్తికి॥



2

హిందీ పాటల బాణీలను తెలుగులోకి దిగుమతి చేసుకోవటం అనాదిగా మన నిర్మాతలకు అలవాటే. మధుమతి సినిమాలోని బిఛువా పాటను వయారి వయారి అందాలబొమ్మా పాటగా కొసరాజు వ్రాయటం గురించి ఇంతకు ముందు చెప్పుకున్నాం.

ఇందులో బాధకలిగించే విషయం, హిందీలో క్లాసిక్స్ అనదగ్గ పాటల వరసలను కొన్నిసార్లు తెలుగులో ఫక్తు హాస్యగీతాలుగా వాడుకోవడం. మనుషులంతా ఒక్కటే సినిమాలోని 'ముత్యాలు వస్తావా' (హిందీ ఆరాధనలోని రూప్ తెరా మస్తానా), జమీందారుగారి అమ్మాయి సినిమాలోని 'మంగమ్మా నువ్వు ఉతుకుతుంటే' (హిందీ బాబీ సినిమాలోని హం తుం ఎక్ కమ్రే మె) వంటి కొసరాజు పాటలు ఈ కోవలోనివే, బాగా హిట్ అయినవే.

అదలా ఉంచితే హిందీలో సూపర్ హిట్ అయిన జబ్ ప్యార్ కిసీ సే హోతా హై (1961)లోని యుగళ గీతం 'సౌ సాల్ పెహలే' వరసను శ్రీదేవి కంబైన్స్ వారి భలే అబ్బాయిలు (1969) సినిమాలోకి తీసుకున్నప్పుడు అది 'గులాబీలు పూచేవేళ' అనే పిక్నిక్ పాటగా మారిపోయింది.

సంగీత దర్శకుడు ఘంటసాల హిందీ బాణీని కొంత వేగవంతంచేసి, వాద్యగోష్ఠిని మార్చి, చక్కని



*గులాబీలు పూసేవేళ కోరికలే పెంచుకో*
*పసందైన చిన్నదాన్ని ప్రేమించుకో ॥గులాబీలు॥*
*గులాబీల నవీడలలో ముళ్లున్నై చూసుకో*
*ప్రేమంటే మజా కాదులే ఊహించుకో*
*యేవేవో కలలే కంటూ మైమరచే వెందుకో*
*ఈ లోకస్త్రం పగబూనే పోనీయదు ముందుకు*
*నా తోడై నీవే వుంటే కల నిజమై పోవును*
*ముళ్లన్నీ సిరిమల్లియలై మురిపించును ॥గులాబీలు॥*
*పరువాలా వాగుల్లోన పడవెక్కి సాగిపో*
*సరసాలా తెర చాపెత్తీ సరదాగా ఆడుకో*
*పరువాలా వాగుల్లోను సుడిగుండాలున్నవి*
*పొంచుండి జీవితనావను ముంచేములే ॥గులాబీలు॥*

ఆలాపనలు జోడించి జానకితో కలిసి మధురంగా ఈ కొసరాజు పాటను పాడారు.

ఈ సందర్భంగా హిందీ, మరాఠీ సినిమాలలో గొప్ప కళాఖండాలు తీసిన దర్శకనిర్మాత వి. శాంతారాంతో కొసరాజు పరిచయం గురించి చెప్పుకుందాం. శాంతారాం నవరంగ్ (1959) తీసే రోజుల్లో హిందీతో బాటు తెలుగు భాషలో కూడా తీయాలని అనుకుని విజయా చక్రపాణి, నాగిరెడ్డిగార్లను ఒక మంచి కవిని పంపించమని అడిగారట. వారిద్దరూ కొసరాజుగారిని పంపించారట.

బొంబాయిలో కొసరాజును 'వహీదా రహ్మాన్ ను తారాపథానికి పంపించిన ఏరువాక పాట వ్రాసిన కవిగా' అందరికీ శాంతారాం పరిచయం చేసారట. శాంతారాంకు తెలుగువారంటే అభిమానముండేదట. ఆయన ఇంటిపేరు 'వనుకుదురు'. ఒకప్పుడు తెలుగునాడు నుండి మహరాష్ట్రానికి వచ్చినవారు అయ్యి వుండవచ్చు. ఆ ప్రయాణంలో కొసరాజు రెండు పాటలు వ్రాయగా, అవే సన్నివేశాలకు హిందీ పాటలు భరత్ వ్యాస్ వ్రాయగా సి. రామచంద్ర స్వరపరిచారు.



వీటిలో గుర్రం నాట్యం చేసే 'తుం సయ్యా గులాబ్ కే ఫూల్' అన్న పాటను హిందీలో ఆశా భోస్లే పాడగా తెలుగుపాట కోసం జమునారాణిని బొంబాయి పిలిపించారట. దురదృష్టవశాత్తూ తెలుగు పాట సాహిత్యంగానీ రికార్డ్‌గానీ నేడు అలభ్యం.

కొసరాజు వ్రాసిన రెండో పాట ఈరోజుకీ జనాల



నాల్కలమీద నిలిచి ఉన్న 'ఆధా హై చంద్రమా' పాటకు తెలుగు సేత. భరత్ వ్యాస్ సగమై ఉన్న చంద్రుడితో పోలికలు దట్టించి వ్రాసిన ప్రణయగీతానికి అదే అర్థంలో వ్రాయాలి. హిందీ పాట చివరి చరణం మీరైతే ఎలా వ్రాస్తారో రేపు సాయంత్రానికి వ్రాసుకు రమ్మని పరీక్షలాగా పెట్టారట శాంతారాం.

ఆధాహై చంద్రమా రాత్ ఆధీ అన్నదానికి 'రేరాజు సగమూ రేయీ సగం' అన్న పల్లవితో మొదలు పెట్టి చివరి చరణం ఇలా వ్రాసానని కొసరాజు తన అత్మకథలో వ్రాసుకున్నారు.

సగము వినిపించే కృష్ణుడూ రాగం
సగము కురిపించె రాధ అనురాగం
కనులు దోగే సగం మనసులూగే సగం
సగము సగమైన ప్రేమకే ఊగే జగం

ఈ చివరి పంక్తి కోసం కొంచెం ఆలోచించాల్సి వచ్చిందని కొసరాజు వ్రాసుకున్నారు. 'రహీ మన్ మే మిలన్ కీ వో బాత్ ఆధీ' అన్న హిందీ పాదానికి 'మన కలయికకు సంబంధించిన మాటలు కూడా సగంలోనే ఉండిపోయాయి' అని అర్థం. ఈ ఒక్క పాదానికి అర్థం మార్చి వ్రాసి 'సగము సగమైన ప్రేమకే ఊగే జగం' అని వినిపిస్తే భరత్ వ్యాస్, మిగతావారూ చాలా మెచ్చుకున్నారట.



ఈ పాటకోసం ఘంటసాలను బొంబాయి రప్పించాలని అనుకున్నారు. అలాగే కొసరాజు మళ్లీ వెళ్లి మిగతా పాటలు వ్రాయాల్సి ఉంది. కానీ తెలుగు సినిమాకు కలర్ ఫిల్మ్ పర్మిట్ లభించకపోవటంతో అంతటితో తెలుగులో తీసే ప్రయత్నాన్ని శాంతారాం విరమించాల్సి వచ్చింది. ఈ కారణాలు వివరిస్తూ మంచి తెలుగు కవిని పంపించినందుకు ధన్యవాదాలతో నాగిరెడ్డి, చక్రపాణిలకు జాబు వ్రాశారట. నవరంగ్ తెలుగు సినిమా నిర్మాణం పూర్తై వుంటే మనకు మరికొన్ని మంచి కొసరాజు పాటలు మిగిలి ఉండేవి.

ఇక్కడ గుర్రం డాన్సు ప్రస్తావన వచ్చింది కనుక అగ్గిబరాటాలోని చంచం గుర్రం చలాకి గుర్రం పాట గుర్తురావచ్చు. ఇటువంటిదే భూలోకంలో యమలోకం (1966) సినిమా కోసం 'ఆడవే ఆడవే గుర్రమా' అనే పాట కొసరాజు వ్రాశారు. అంతేగాక విఠలాచార్య తీసిన మరో జానపదం కోటలోపాగా (1976) సినిమాకోసం ఆయన వ్రాసిన ఒక ఏనుగు డాన్సు పాట కూడా ఉంది. ఏనుగు ఆడిపాడే ఆ తమాషా పాట 'బలే బలే బలే బలే ఏనుగురా' కొంత భాగం చూడండి.



బలె బలె బలె ఏనుగురా
ఇది బర్మా అడవిలో ఏనుగురా
ఆడమంటె ఆడుతుంది జోరుజోరుగ
దొరలు మెచ్చగా పాడుతుంది సరదా సరదాగా ॥బలె॥
మాటలు నేర్చిన ఏనుగురా
ఇది మనిషికన్న తెలివైనదిరా
ఎదురుగ ఢీ కొన వచ్చాడంటే ఎంతవాడైనా పీనుగరా
ఎటువంటివాడైనా పీనుగురా ॥బలె॥
రంకెలు వేస్తూ పెద్దపులొస్తే ఏంజేస్తావ్
తొండంతోటి గిరగిర తిప్పి నేలకు కొట్టేస్తా
చెంగున దూకి సింహం వస్తే ఏంజేస్తావ్
జూలు పట్టుకొనని కింద పడేసి కాళ్లతో తొక్కేస్తా

ఇంకా విజయం మనదే (1970) కోసం వ్రాసిన 'గారడి' పాట, కదలడు వదలడు (1969) కోసం వ్రాసిన చైనా పాట లాంటి పాట 'వారే వారే చుం చుం వహ్వారే సైరే సైరే చుంచుం షంషేరే కంకంకాంగు కింకిం కింగు' ఏ అంశం మీదైనా జన్నాన్ని ఆకట్టుకునే పాటలు వ్రాయగల కొసరాజు నేర్పుకు నికషోపలాలు.

**3**

తాగుబోతు పాటలనేవి మనకు తెలుగు సినిమా పాటల పురాణంలో ఒక ప్రత్యేకమైన అధ్యాయానికి సరిపడినన్ని ఉన్నాయి. సముద్రాల, మల్లాది నుండి మొదలుపెట్టి ప్రసిద్ధ కవులందరూ ఇవి వ్రాసినవారే.

కొసరాజు వ్రాసిన ఒక మందుపాట 'అపనా తనా మనా' ఇంతకు ముందు చూశాం.

మహానటి సావిత్రి నటప్రస్థానంలోనే ఒక గొప్ప సినిమా మంజీరా వారి చివరకు మిగిలేది (1960) సినిమా కోసం ఆయన వ్రాసిన 'అయిన వారు నాకెవరూ' ఈ కోవలోని పాటల్లో చాలా బాగుంటుంది.

*అయినవారు నాకెవరూ*
*ఓహో విను మిస్టర్*
*దయగల జననివి గుణముల సరసివి*
*ప్రణయవిలాసిని సిస్టర్*
*పార్వతి కొరకై దేవదాస్ అంతులేని*
*ప్రేమలో మునిగెను చూశావ్*
*మత్తుకోసమని చిత్తుగ తాగి*
*ఆహుతి గాడా ఆహా*
*అంతేగాదా మిస్టర్*
*ప్రియసతులెవరును మిము వలచితిమని*
*ప్రియులకు చెప్పలేక చెప్పలేక*
*సార్ సార్ ఆడవార్*
*చీరెలు రవికెలు నగలని గొణుగుచు*
*తికమక పెడుదురు చాల్ చాల్*
*హు యిక చాల్ ఓ మిస్టర్!*
*ఎచింతలకు మూలమని అంతా తెలిసియును*
*సిగ్గుమాని తాగినాను ఔరా*
*ఆకలికి పాలులేక అల్లాడు శిశువుల*
*రోదన వినలేను ఆహాహా!*



పిచ్చాసుపత్రిలో ఒక రోగి (హరనాథ్) నిషాలో పాడే ఈ పాట అశ్వద్ధామ సంగీతంలో ఘంటసాల విషాద నిషామధురంగా ఆలపించారు. సేవచేసే నర్సును తల్లిగా, సద్గుణరాశిగా, కొన్నిసార్లు ప్రణయ విలాసినిగా కూడా రోగులు చూస్తారనటంలో చాలా సత్యం ఉంది.

ఈ పిచ్చివాని పాట చూస్తే మనం చూసిన రాజమకుటంలోని పరమశివుడు దొంగరా పాట గుర్తుకు రావచ్చు. అటువంటిదే పిచ్చోడి పెళ్లి (1975) సినిమాలోని 'వచ్చినవాడు ఫల్గుణుడు' పాట కొసరాజు వ్రాసింది కూడా ఉంది.

డబ్బుకు లోకం దాసోహంలోని 'తాగుతా నియవ్వ తాగుతా', బలిపీఠం సినిమాలోని 'ఏసుకుందాం బుడ్డోడా' వంటి నాటురకం తాగుబోతు పాటలు కూడా కొసరాజు తరవాత రోజుల్లో వ్రాయాల్సి వచ్చింది.

**4**

కొసరాజు అధిక సంఖ్యలో పాటలు వ్రాసిన సినిమాల్లో నమ్మినబంటు, రోజులుమారాయి, కాంభోజరాజు కథ, రామారావు తీసిన వేములవాడ భీమకవి, బ్రహ్మంగారి చరిత్ర మొదలైన సినిమాలు మనం ఈ వ్యాసాల్లో చూసినవి ఉన్నాయి.

ఆకోవలోనిదే భాస్కర్ ప్రొడక్షన్స్ వారి మోహినీ రుక్మాంగద (1962).

ఈ చిత్ర నిర్మాత కోవెలమూడి భాస్కరరావు తన చిత్రాలకు ఘంటసాల వారితో ఎక్కువగా




కలుషము లడంచి సర్వ సౌఖ్యమ్ము లొసంగు
ప్రజలకు సత్యమ్ము శుభపరంపరల గూర్చు
భవ్యతరమైన ఘనశక్తి పథము జూపు
శ్రీకరమ్మగు ఏకాదశీ వ్రతమ్ము...

ప్రజల చిత్తమునకు అనువర్తియౌచు
ప్రజల కష్టసుఖమ్ముల పాలుగొనుచు
ప్రజల కేప్రొద్దు అనురాగ పాత్రుడగుచు
ప్రజల పాలించు నాతడే ప్రభువెసుమ్మా

సంగీతం చేయించుకున్న వ్యక్తి. నేటికీ వినబడే 'అందమె ఆనందం' పాట ఈయన తీసిన బ్రతుకు తెరువు (1953) సినిమాలోనిదే. నటుడు, నిర్మాత, దర్శకుడు కె.ఎస్. ప్రకాశరావు (కోవెలమూడి సూర్యప్రకాశరావు అప్పటివారికి ప్రేమనగర్ దర్శకుడిగా ఇప్పటి వారికి కె. రాఘవేంద్రరావు తండ్రిగా ఎక్కువ పరిచయం)తో భాస్కరరావుకు దగ్గరి బంధుత్వం, తొలిరోజుల్లో చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యం ఉండేది.

మోహినీ రుక్మాంగద లో మల్లాది, శ్రీశ్రీ, ఆరుద్ర కూడా పాటలు వ్రాశారు. కొసరాజు ఒక హరికథ, నృత్యగీతం, హాస్యగీతంతో పాటు దాదాపు సినిమాలోని పద్యాలన్నీ వ్రాయటం ఒక విశేషం. ఉదాహరణకు రెండు పద్యాలు చూడండి.

ఇదే సంస్థవారి మనోరమ (1959) కోసం కొసరాజు 'అనురాగము లేనేలేదులే అభిమానమైన లేదులే' అన్న చక్కని పాట కూడా వ్రాశారు. మనోరమ సినిమాకు సంగీతం చేసింది రమేష్‌నాయుడు భాస్కర్ ప్రొడక్షన్స్ వారి సినిమాల్లో ఘంటసాల సంగీతం చేయని సినిమా ఇదొక్కటే.

కృష్ణాజిల్లాకు చెందిన రమేష్‌నాయుడు బొంబాయిలో సినీసంగీతంలో ఓనమాలు నేర్చుకుని, మధ్యలో యాభైలలో బొంబాయి నుండి వచ్చి 4-5 తెలుగు సినిమాలకు సంగీతం చేసి మళ్లీ బొంబాయి వెళ్లిపోయారు. తరవాత ఆయన కొన్ని సంవత్సరాలకు మళ్లీ తెలుగు సినిమాల్లో స్థిరపడి 70-80లతో ఎంతో గొప్ప సంగీతం చేసిన సంగతి తెలిసినదే.

ఆయన తనకున్న బొంబాయి పరిచయాల వల్ల హిందీ గాయకుడు తలత్ మెహమూద్‌తో మనోరమలో కొన్ని పాటలు పాడించారు (అందాలసీమా సుధా మధురం పాట ఇప్పటికీ వినబడుతూనే ఉంటుంది). దురదృష్టవశాత్తూ తలత్ పాడిన అరుదైన ఏకైక కొసరాజు పాట 'అనురాగము లేనేలేదులే' ఇప్పుడు అలభ్యంగా ఉంది.

## 5

కొసరాజుకు సారథీ సంస్థతో అనుబంధం మాటల్లో చెప్పలేనిది. ఆయన మొదటిసారిగా వ్రాసిన రైతుబిడ్డ (1939), ఆయనకు చిరకీర్తి సంపాదించి పెట్టిన రోజులు మారాయి (1955) సారథీ వారివే.

ఇంకా సారథీ సంస్థ నిర్మించిన కులదైవం (1960), కలసి వుంటే కలదు సుఖం (1961), ఆత్మబంధువు (1962), ఆత్మీయులు (1969) మొదలైన సినిమాల్లోని కొన్ని కొసరాజు పాటల గురించి ఇంతకుముందు చెప్పుకున్నాం. ఇంకా ఈ సినిమాల్లో మనం పూర్తిగా చూడని కొసరాజు పాటలు ఉన్నాయి.

అంతేకాక సారథీ వారి పెద్దరికాలు (1957), ఎత్తుకు పైయెత్తు (1958), భాగ్యదేవత (1959), కుంకుమరేఖ (1960) వంటి సినిమాల్లో ఆణిముత్యాల వంటి కొసరాజు పాటలు ఉన్నాయి. ఈ ధారావాహిక ముగించే ముందు వీటిలో కొన్నైనా చూడటం న్యాయం.




పెద్దరికాలు సినిమాలోని పది పాటలలో రెండు తాపీ ధర్మారావుగారు వ్రాయుగా మిగతావన్నీ కొసరాజు వ్రాశారు. ఈ చిత్రానికి ఆయన

ధీరేనా ధిరేనన ధీరేనా ధిరేనన
మోటలాగే ఎద్దులకు పాటుచేసే బాబులకు
ఎంతకష్ట మెంతకష్టమ్ము ఓ అన్నలారా

ముసలి పెత్తనాలతోటి విసిగి విసిగి పోతున్నాం
'ఊ' అన్నా కోపాలే 'ఆ' అన్నా తాపాలే

కదిలేటందుకు లేదు మెదిలేటందుకు లేదు
కత్తీ నాగటి సందూ ఒత్తిడిపడి చస్తున్నాం ॥మోట॥

అందించిన సాహిత్యం అత్యుత్తమమైనది. మాస్టర్ వేణు తెలుగు వాతావరణా నికి, సాహిత్యానికి తగిన చక్కనిసంగీతం అందించారు.

మోటలాగే ఎద్దులకు పాటు చేసే బాబులకు అన్న పాట ఆఖరు చరణంలో సినిమా కథంతా నాలుగు ముక్కల్లో చెప్పారు కొసరాజు. ఆ పదాలు, అభివ్యక్తి జీవితంలోంచి వచ్చినవి.

తన అపురూప లాలిత్య కలస్వనంతో తెలుగు వారికి లలిత సంగీతంలోని తొలిమధురిమలు రుచి చూపించిన రావు బాలసరస్వతీ దేవి ఇందులో రెండు కొసరాజు గేయాలు పాడారు. లాలి నను కన్నయ్యా లాలి చిన్నయ్యా అన్న పాటలోని మాతృవాత్సల్యం చూడండి.

లాలీ... లాలీ... లాలీ... లాలీ...
లాలి నను కన్నయ్య లాలి చిన్నయ్యా
కుదులుకొనబోకయ్య నిదురబోవయ్యా
బోసినోటితో ఏమొ బూకరించేవూ
చే సైగతో యేమొ చెప్పబోయేవు
సొట్టబుగ్గల సొరు చిట్లిపోతుందేమొ
ఉగ్గబట్టీ మమ్ము ఉడికించబోకోయి
దిష్టి తగిలిందేమొ దిగదుడిచిపోలేము
ముక్కోటి దేవుళ్ల ముడుపు చెల్లించేము
ఏడ్చేవు నీ కళ్లు ఎరుపెక్కునో యేమొ
ఎర్రనీళ్లూ తీసి ఎత్తి లాలించేము
కాలుబెట్టినచోట కనకమే పండాలి
చేయి ముట్టినచోట సిరులెల్ల నిండాలి
చల్లనీ నా తండ్రి చక్కగా వర్ధిల్లి
బంగారు కొండవై బ్రతుకు సాగించోయి

బాలసరస్వతి మంద్రస్థాయిలో పాడే ఈ లాలి పాట వింటే మనసంతా ఏదోగా అయిపోతుంది. ఆనాటి ఆనవాయితీలను కళ్లకు కట్టే 'పదవమ్మా మాయమ్మా' అన్న అప్పగింతల పాటలో కూడా అమె కంఠం కమనీయంగా వినబడుతుంది.

ఇంకా పెద్దరికాలు సినిమాలో 'పండగంటే పండగా బలేబలే పండగ' అన్న దీపావళి పాట,

ఓ చక్కని తండ్రి రామయ్యా ఎక్కడుంటివయ్యా
పలుకవు ఏమి పాపమయ్యా

దిక్కులేని యీ దీనుల గోడూ ఆలకించలేవా
అయ్యో, జాలిదలచలేవా

కనికర మెరుగని కఠినమానసుల మతులు మార్చలేవా
నీవూ మందలించలేవా
కాదని హితవు చెప్పలేవా ॥ఓ చక్కని॥

ధర్మం తెలియని పరమలోభులకు
ధనదాహం కల్పించావు
దయలేకుండా జేశావు
అభమూ శుభమూ దెలియనివారిని బలి గావించావు
ఎన్నో బాధలు పెడతావూ చూస్తూ ఆదరించబోవూ
ఆశ తక్కువా నిరుపేదలకు అన్నానికి కరువెందుకు
అష్టకష్టములు ఎందుకు

దురాశ తీరక కుమిలేవాళ్లకు సంపదలెందుకు
ఈ సౌఖ్యాలెందుకు ఇట్లా జరిగేదెందుకు ॥ఓ చక్కని॥

'రైలుబండి దౌడు చూడండి' అన్న అరుదైన పొగబండి పాట కూడా చాలా బాగుంటాయి. కొసరాజు మార్క్ హాస్యయుగళం 'ఇద్దరి మనసుకు ఏకంజేసే' వంటి ఇతర గీతాలు కూడా ఉన్నాయి.

ఇవిగాక 'చక్కని తండ్రీ రామయ్యా' అని పలకని దైవాన్ని ప్రశ్నించే పాట కొసరాజు దైవపరంగా వ్రాసిన పాటల్లో మొదటి వరుసలో ఉంటుంది.

ఆలకించలేవా, జాలిదలచలేవా, మతులు మార్చ లేవా, మందలించలేవా, హితవు చెప్పలేవా అని పరం పరగా కొసరాజు అడిగే ప్రశ్నలు, వాటి వెనక ఆక్రోశం, నిస్సహాయత, ఉచ్ఛస్థాయిలో విషాదగంభీరంగా ఎలుగెత్తి ఘంటసాల ఈ పాటను ఆలపించిన తీరు కదిలించి వేస్తుంది.

పెద్దరికాలు సినిమాలోని ఈ గొప్ప పాటలన్నీ ఈరోజున ఎక్కువగా వినిపించనివి, కాబట్టి తెలుసుకోవలసినవి.

ఎత్తుకు పైయెత్తు (1958) నటుడు బాలయ్యకు మొదటి సినిమా. సారథీ వారి తరవాతి సినిమాలలో కూడా ఆయన ప్రధాన పాత్రలు ధరించారు. పెద్దరికాలు పాటలలాగా ఎత్తుకు పైయెత్తు సినిమాకు కొసరాజు వ్రాసిన ఆరు పాటలూ మేలిరకంవే.

యలమందకోటయ్య పాట 'శరభశరభా', పిల్లలకు ప్రశ్నలద్వారా చదువు చెప్పే చక్కని పాట 'ఏందో చెప్పండి చూద్దాం' (హిందీ సినిమా *శ్రీ420*లో ఈచక్ దానా బీచక్ దానా అన్న పాటలాంటిదన్న మాట), వంటి పాటలతోబాటు 'ఎవుడనుకున్నాడెవుడనుకున్నాడు', శిక్కింది చేతిలో కీలుబొమ్మా' వంటి కొసరాజు మాత్రమే వ్రాయగల అధిక్షేపగీతాలు ఈ సినిమాలో ఉన్నాయి. ఇవిగాక ఒక అరుదైన, అందమైన ఉయ్యాల పాట చూద్దాం.




*ఊగండి ఊగండి ఉయ్యాలా సాగండి సాగండి జంపాలా*
*హొయ్ ఉయ్యాలా! హొయ్ జంపాలా!*
*బంగారు మేడల్లో వాలాల శృంగారవీధుల్లో తేలాల ॥ఊగండి॥*

*మొగముపై పాటపాడాల ముక్కోటిదేవతలు మెచ్చాల ॥ఊగండి॥*

*ఆకాశ పందిళ్లు అందుకోవాల ఆగమేగాలలో తిరిగిరావాల*
*అవత లివతలి వాళ్లు అదిరిపోవాల*
*అబ్బాయిలందరు మురిసిపోవాల ॥ఊగండి॥*

*కీలుగుర్రం మీద ఎగరాలి కిందపడ్డా లేచి రావాలి*
*కిలకిలా కలకలా నవ్వాలి కళకళా వెన్నెలలు కాయాలి ॥ఊగండి॥*

*చందమామా తోటి సరసమాడాలి*
*నీలిమబ్బుల్తోటి సందేమేయాలి*
*అట్లతద్దెకు ఆటలాడాలి అలసిపోయిన చెమటలారాలి ॥ఊగండి॥*

ఇటువంటి అట్లతద్ది పాటలు వేరే సినిమాల్లో ఉన్నా ఇంత అందమైనది నాకు కనిపించలేదు. వాలాల, తేలాల, మూగాల, రాలాల అనడంలోని సొగసు చూడండి.

భాగ్యదేవత (1959), కుంకుమరేఖ (1960) సినిమాలకు కూడా కొసరాజు నాలుగేసి పాటలు వ్రాశారు. భాగ్యదేవతలోని ఇల్లాలు-గొడ్రాలు పాట 'హరేహరే రాం సీతారాం', కుంకుమరేఖలోని మహిళా ప్రబోధ గీతం 'సరితూగే నెరజాణలు కారా' ప్రత్యేకించి చెప్పుకోదగ్గవి. కొసరాజు పాటలలో అంతర్లీనంగా తొంగిచూసే స్త్రీవాదం గురించి ముందు చెప్పుకున్నాం.

మొత్తానికి కొసరాజు సినీసాహిత్యానికి సంబంధించినంతవరకూ సారథీవారికే మనం అగ్రతాంబూలం ఇవ్వాలి.

## 6

కొసరాజు రాఘవయ్యగారు ఆయన సినీజీవితంలో వ్రాసిన పాటలు లభించిన మేరకు చూస్తే తొమ్మిది వందలున్నాయి. లభ్యంకానివి, ఆగిపోయిన సినిమాలకు వ్రాసినవి అన్నీ కలుపుకుంటే సహస్రాధికంగా ఆయన సినీ గేయాలున్నాయని అంచనా వేసుకోవచ్చు. ఈ వ్యాసాల్లో అన్నింటినీ పరామర్శించడం అసాధ్యం.

అయినా సాధ్యమైనమేరకు సాంతంగానో, కొంత భాగంగానో, ప్రస్తావనగానో ఆయన గీతాలలో నచ్చిన చెప్పుకోదగ్గ చాలావాటిని నాకు చేతనయిన విధంగా పరిచయంచేసే ప్రయత్నం చేశాను.

ఎందరో మహామహులున్న సినీకవన ప్రపంచంలో కొసరాజు ఇప్పటి భాషలో స్పెషల్ కవి. ఆయన రూటే సెపరేటు.

ఆయన సమకాలీనుల్లో ఆయనతో పోల్చగలవారెవ్వరూ లేదు.

తన నేపథ్యానికి, మూలాలకు విధేయంగా ఉండటంలోనేగాక, సజీవ జనజీవన సామాన్యమైన యాసబాసల్ని, జానపదుల గుండె చప్పుడుని ఆయన

అనుభవించి పలవరించి మనకందించిన స్థాయి నభూతో...

హాస్యం వెక్కిరింతగా అపహాస్యంగా దిగజారి పోకుండా, సున్నితంగా తట్టిలేపే విధంగా, వ్యంగ్యం, అధిక్షేపం, సహానుభూతితో కలిపి కొసరాజు వ్రాసిన పాటలు తెలుగువారికి ఎప్పటికీ స్మరణీయాలు. ఇరవైయేళ్ల ఒంటరి వ్యవసాయం తరవాత 'జానపదాల' జాలాది రాకతో ఆయనకు కొంత వారసత్వం దొరికింది. అయితే అప్పటికి రోజులు, అభిరుచులు, పాటల తీరుతెన్నులు మారిపోయాయి.

ఆయన సంపూర్ణ సాహితీ స్వరూపం, సమున్నత స్థానం ఈ వ్యాసాలు చదివినవారికి బోధపడితే ఈ నాలుగు సంవత్సరాల నా కృషి సార్థకమైనట్టేనని భావిస్తాను.

తెరకెక్కిన చివరి కొసరాజు గీతాల్లో 1989లో వచ్చిన నవతరం పిక్చర్స్ వారి ఎర్రమట్టి కోసం వ్రాసిన 'తాశీల్దారు జముకుల కథ' ఉంది.

జముకు లేక జముక అనే వాద్యం వాడి చెప్పే ఈ ఉత్తరాంధ్ర జానపద కళారూపాన్ని ప్రజానాట్య మండలి వారు పునర్జీవింపజేసి తమ కమ్యూనిష్టు భావజాల వ్యాప్తికి వాడుకున్నారు.

ప్రముఖ నటుడు, రచయిత డా. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి తన ప్రజానాట్యమండలి రోజుల్లో జముకుల కథ చెప్పడంలో చాలా పేరు తెచ్చుకున్నారట. అదే నేపథ్యం నుంచి వచ్చిన 'అరుణతార' మాదాల రంగరావు తాను తీసిన ఎర్రమట్టి సినిమా కోసం ఈ కళారూపాన్ని వాడుకోవటంలో అశ్చర్యం లేదు. కొసరాజు వ్రాసిన జముకుల కథ ఇదొక్కటే కనిపిస్తోంది.

మాదాల తీసిన యువతరం కదిలింది (1980) సినిమాలో కూడా కొసరాజు ఒక బుర్రకథ వ్రాశారు. అందులో భూస్వామి కిరాతకానికి బలైపోయిన ఒక బక్కరైతు కుటుంబం కథగా చెబుతారు. ఎర్రమట్టి సినిమాలోని జముకుల కథలో కూడా భూస్వాముల దౌర్జన్యం ముఖ్యభూమిక. ఒక నిజాయితీపరుడైన తాశీల్దారుపై ఒక భూపతి దౌష్ట్యం గురించిన ఈ కథ కూడా చాలా పెద్దది. రచనాపరంగా బుర్రకథకు చాలా దగ్గరగా ఉండే ఈ కథ కొంత భాగం మాత్రం ఇక్కడ చూసి ముగిద్దాం.

శ్రీశ్రీశ్రీశ్రీ భూపతిగారి కథ. ఆయన చేసిన ఘనమైన పనులు ఎలాంటివయ్యా అంటే...

ఊరునాడు కొల్లగొట్టి - తందాన
ఊరిపోయినాడురో - తందాన
కూలినాలి నోళ్లు గొట్టి - తందాన
కోపరేటు అప్పులన్నీ - తందాన
గుండమేసి తిన్నాడు - తందాన
పాపభీతి లేకుండా - పసిపిల్లల నోళ్లు కొట్టి
మధ్యాహ్నభోజనాన్ని తందాన -
వాడు మధ్యలోనే మింగాడు తందాన

ఎన్ని తప్పుడు పనులు చేసినా, ఎన్నోరకాలుగా ఊరిని దోచినా భూపతి ఆకలి తీరలేదు. పేదసాదలు బీడుభూమిని బంగారం చేస్తే అతగాడికి కన్ను కుట్టింది, కడుపు మండింది. దున్నే వాడికి భూమి ఉండకూడదని, ఏలినవారికే అన్నీ దక్కాలని తలపోసి తాశీల్దారుని మెప్పించి పట్టాలు తన చేజిక్కించు కోవాలని బయలుదేరాడు. ఇక ఆ తాశీల్దారు ఎలాంటి వాడయ్యా అంటే...

లంచాలు పట్టబోడు - పట్టబోడు, పట్టబోడు
లక్షణంగా బతుకుతాడు- బతుకుతాడు, బతుకుతాడు
అన్యాయం చెయ్యబోడు - చెయ్యబోడు, చెయ్యబోడు
అభిమానం చంపుకోడు - చంపుకోడు, చంపుకోడు
పదిమందిలో వాడు పరువు గలిగి బతుకుతాడు
ఉన్నదాంట్లో సర్దుకుని గుట్టుగా గడుపుతాడు ॥తందాన॥

అలాంటి తాశీల్దారుతో భూపతి ఏమంటున్నాడయ్యా అంటే...

బంజర్లన్నీ భూపతి తన పేరుకే పట్టా మార్పిడి చెయ్యమన్నడు - చెయ్యమన్నడు
తొంభై ఏళ్ల కౌలుకైన సరే హక్కు తనకే కావాలన్నాడు -కావాలన్నాడు
ఎంత డబ్బైనా ఇస్తా అంటూ జేబులోన చెయ్యి పెట్టాడు
తాశీల్దారు ఆ మాటలకు భగ్గున మండాడే - తందాన తాన
పేదసాద నోళ్లు కొట్టడం తప్పని అన్నాడే- తందాన తాన
ఛీఛీ ఇలాంటి నీచపు పనులు చెయ్యను అన్నాడే-తందాన తాన

లంచం ఇచ్చి బంజరు పుచ్చుకోవాలనుకున్న భూపతికి ఎదురుదెబ్బ తగిలింది. వీధి దారిన పని జరగకపోతే దొడ్డిదారిన పని జరిపించు కోవాలన్న బ్రతుకు రాజకీయం తెలిసిన భూపతి తాశీల్దారు భార్యను మంచి చేసుకోవాలని అనుకున్నాడు. ఇక ఆవిడ ఎలాంటిదయ్యా అంటే...

బంగారుగాజులే నాయనా - తేవాలెనంటదే నాయనా
పండక్కు పట్టుచీరె నాయనా - కావాలెనంటదే నాయనా
పౌడర్లు, సబ్బులు నాయనా - పట్టుకు రమ్మంటాదే నాయనా
ఏడువారాల నగలు ఎయ్యాలె అంటాది
సినిమాకు రోజు రోజు వెళ్లాలని అంటాది
గొంతెమ్మ కోరికలతో కొంప గుల్ల చేస్తాది ॥తందాన॥

(సమాప్తం)

# Enjoy Araku Boomi Instant Coffee

- **Arabica Beans from Araku Valley**
- **Award Winning Beans**
- **Quality Highly Ranked by Specialty Coffee Association**
- **No Chicory. 100% Pure Coffee**
- **Tastes like Filter Coffee**

**Available at your local Indian stores.**

araku boomi instant coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

శ్రీ అట్లూరి & జలపతి

# 2022లో మెరుపుకలలు

*రెండేళ్లుగా కరోనా సినిమా ప్రపంచపు ఆశలను, అంచనాలను గల్లంతు చేసింది. రెండేళ్ల క్రితమే విడుదల కావాల్సిన అనేక పెద్ద చిత్రాలు వాయిదా పడుతూ పడుతూ ఎట్టకేలకు 2022లో మోక్షం పొంద నున్నాయి. ఒకటా... రెండా... వందల కోట్ల పెట్టుబడితో రూపొందిన చిత్రాలు మరి. జనవరి మొదటివారం నుంచే వరుస కట్టనున్నాయి. కరోనా కాలానికి ముందు తెలుగునాట ప్రతి ఏడాది 150 నుంచి 200 చిత్రాలు విడుదల అయ్యేవి. 2022లో ఎన్ని రానున్నాయో ఇప్పుడే చెప్పలేం కానీ వచ్చే వాటిలో దాదాపు 20 వరకు పెద్ద చిత్రాలే ఉండడం విశేషం. అవేవో ఒకసారి చుద్దాం.*

### సర్కారువారి పాట

2022 మోస్ట్ ఎవెయిటింగ్ మూవీస్‌లో ఒకటి సర్కారువారి పాట. ఆర్‌ఆర్‌ఆర్, భీమ్లానాయక్, రాధేశ్యామ్ లాంటి సినిమాలపై ప్రేక్షకులు ఎన్ని అంచనాలు పెట్టుకున్నారో... మహేష్‌బాబు హీరోగా నటిస్తున్న ఈ సినిమాపై కూడా అంతే స్థాయిలో అంచనాలు పెట్టుకున్నారు. అందరి అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా భారీస్థాయిలో వస్తోంది సర్కారు వారి పాట సినిమా. ఈ సినిమాకు మెయిన్ ఎట్రాక్షన్ మహేష్‌బాబు. చాన్నాళ్ల తర్వాత కొత్త మహేష్‌బాబును చూడబోతున్నారు ప్రేక్షకులు. హెయిర్ స్టయిల్, లుక్, డ్రెస్సింగ్... ఇలా అన్ని అంశాల్లో కొత్తదనం చూపిస్తూ మహేష్‌బాబు చేస్తున్న సినిమా ఇది.

లాంగ్ గ్యాప్ తర్వాత పరశురామ్ డైరక్ట్ చేస్తున్న సినిమా ఇది. అంతేకాదు, మహేష్-పరశురామ్ కాంబినేషన్‌లో ఫస్ట్ మూవీ కూడా ఇదే. అటు మహేష్, హీరోయిన్ కీర్తిసురేష్ కాంబినేషన్‌తో కూడా ఇదే తొలి సినిమా. అందుకే సర్కారువారి పాట సినిమాపై అందరి దృష్టి పడింది. దీనికితోడు ఇప్పటికే విడుదలైన టీజర్‌తో పాటు, లీకైన క్లిప్పింగ్స్ ఈ సినిమాపై అంచనాల్ని అమాంతం పెంచేశాయి.




సరిలేరు నీకెవ్వరు సినిమా ఇండస్ట్రీ హిట్ అయిన తర్వాత మహేష్ నెక్ట్స్ మూవీపై అంచనాలు పెరిగిపోయాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే సర్కారువారి పాట సినిమా ప్రకటన నుంచి ఫస్ట్ లుక్, టీజర్ వరకు ఇలా అన్ని అంశాల్లో ట్రెండింగ్‌గా నిలిచింది. మహేష్‌బాబు కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ హిట్‌గా నిలుస్తుందనే అంచనాల్ని క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నాడు.

విడుదల తేదీ: ఏప్రిల్ 1.

### కేజీఎఫ్ 2

పాన్ ఇండియా లెవెల్లో బాహుబలి తర్వాత ఆ స్థాయిలో విజయం సాధించిన సౌత్ సినిమా కేజీఎఫ్. యష్ హీరోగా నటించిన ఈ సినిమా సౌత్ కంటే నార్త్ లోనే పెద్ద హిట్టయింది. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో ఈ సినిమా కల్ట్ యాక్షన్ క్లాసిక్ ఇమేజ్ దక్కించుకుందంటే, ఏ స్థాయిలో ప్రభావం చూపించిందో అర్థం చేసుకోవచ్చు. అలాంటి కేజీఎఫ్ సినిమాకు సీక్వెల్ సిద్ధమౌతోంది. కేజీఎఫ్ ఛాప్టర్-2 పేరిట 2022లో విడుదలకు సిద్ధమౌతోంది.

కన్నడ రాక్‌స్టార్ యష్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్యాన్ ఇండియా మూవీగా



వస్తున్న ఈ సినిమాను, హోంబాలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్నారు. పార్ట్-2లో హై టెక్నికల్ వాల్యూస్, ప్రొడక్షన్ వాల్యూస్ చూడబోతున్నాం.

రాకీభాయ్‌గా యష్ పార్ట్-1లో మెస్మరైజ్ చేశాడు. పార్ట్-2లో అంతకు రెండింతలు యాక్షన్ ఉంటుందని ఊరిస్తున్నాడు. రాకీ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉంటుందో దాన్ని ఢీకొట్టేలా అధీర పాత్ర ఉండబోతోంది. ఈ పాత్రను బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ పోషించారు. మరో కీలకపాత్రలో మరో ప్రముఖ బాలీవుడ్ నటి రవీనాటాండన్ కనిపించనున్నారు. శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో ఇంకా ప్రకాశ్‌రాజ్, అనంత్‌నాగ్, రావు రమేశ్ కీలకపాత్రలు పోషించారు. 2022 బ్లాక్ బస్టర్ హిట్స్‌లో కేజీఎఫ్ ఛాప్టర్-2 కచ్చితంగా ఉంటుందనే అంచనాలున్నాయి.

విడుదల తేదీ: ఏప్రిల్ 14.

## మాచర్ల నియోజకవర్గం

ఇటీవల విభిన్న కథలు చేస్తున్నాడు హీరో హీరో నితిన్. *రంగ్ దే* ఒక ప్రేమకథాచిత్రం. *మ్యాస్ట్రో* ఒక థ్రిల్లర్. చెక్ కాన్సెప్ట్ మూవీ. 2021లో ఈ మూడు సినిమాలు విడుదల చేసిన నితిన్ 2022లో సరికొత్త అవతారంలో రాబోతోన్నాడు. కొత్త దర్శకుడు ఎంఎస్ రాజశేఖర్ రెడ్డి తీస్తున్న మాచర్ల నియోజకవర్గం అనే చిత్రంలో నితిన్ పూర్తిగా యాక్షన్ మోడ్‌లో కనిపించబోతున్నాడు. అంతేకాదు, ఈ సినిమాలో కలెక్టర్‌గా కూడా కనిపించబోతున్నాడు. కెరీర్‌లో ఇప్పటివరకు నితిన్ పోషించని పాత్ర ఇది.

పేరులో ఉన్నట్లే ఈ కథ రాజకీయాల చుట్టూ తిరుగుతుంది. 30 ఏళ్లుగా ఎన్నికల్లేకుండా, బలవంతంగా ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న ఓ వ్యక్తిని, ఓ ఐఏఎస్ అధికారి ఎలా అడ్డుకున్నాడనేదే ఈ మాచర్ల నియోజకవర్గం స్టోరీ. సినిమాలో కృతిశెట్టి, కేథరిన్ థ్రెసా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

విడుదల తేదీ: ఏప్రిల్ 29.




## థ్యాంక్యూ

లవ్ స్టోరీ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న నాగచైతన్య, కొత్త ఏడాదిలో థాంక్యూ సినిమాతో మనముందుకు రాబోతున్నాడు. విలక్షణ చిత్రాల రూపకర్త విక్రమ్‌కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మనం లాంటి క్లాసిక్ తర్వాత చైతూ-విక్రమ్‌కుమార్ కలిసి చేస్తున్న సినిమా కావడంతో థాంక్యూపై అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలకు తగ్గట్టే రీసెంట్‌గా విడుదల చేసిన నాగచైతన్య ఫస్ట్ లుక్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

అయితే ఈ సినిమా కథ విక్రమ్‌కుమార్‌ది కాదు. బీవీఎస్ రవి ఈ సినిమాకు కథ-మాటలు అందించాడు. రాశీఖన్నా, అవికాగోర్, మాళవికా నాయర్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నాడు. పీసీ శ్రీరామ్ సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు మరో హైలెట్ కాబోతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్‌రాజు నిర్మిస్తున్నాడు.

విడుదల తేదీ: మే 2022.

## లైగర్

యువతలో మంచి క్రేజున్న కథానాయకుడు విజయ్ దేవరకొండ. మన తెలుగు ప్రేక్షకుల్లోనే కాదు ఇతర భాషల్లో కూడా అతనికి గుర్తింపు ఉంది. ఆ




పాపులారిటీని మరింతగా పెంచుకునేందుకు హిందీలోకి అడుగుపెడుతున్నారు విజయ్. హీరోలని భిన్నంగా చూపించే పూరి జగన్నాథ్‌తో విజయ్ దేవరకొండ చేతులు కలిపి చేస్తున్న చిత్రం... లైగర్.

ఇది ఒకేసారి తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమాకి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లో అతిపెద్ద బడ్జెట్‌తో రూపొందుతోన్న మూవీ. బాలీవుడ్ భామ అనన్య పాండే తెలుగులో నటిస్తోన్న తొలి చిత్రం. దర్శకుడు పూరికి ఇది మొదటి పాన్ ఇండియా చిత్రం. బాలీవుడ్ అగ్ర నిర్మాత కరణ్ జోహార్ కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామి.

ఇవన్నీ ఒక ఎత్తు, బాక్సింగ్ దిగ్గజం మైక్‌టైసన్ నటిస్తుండడం మరో ఎత్తు. ఆయన తొలిసారిగా ఒక భారతీయ చిత్రంలో కనిపించబోతోన్నారు. మైక్ టైసన్ రాకతో ఈ ప్రాజెక్ట్ అంచనాలు కూడా మారిపోయాయి. దానికి తగ్గట్టుగానే ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, ధర్మ ప్రొడక్షన్స్ సంయుక్తంగా భారీ ఎత్తున నిర్మిస్తున్నాయి.

థాయిలాండ్ స్టంట్ డైరెక్టర్ కెచ్చా యాక్షన్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేస్తున్నారు. రమ్యకృష్ణ, రోనిత్ రాయ్ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఈ మూవీ హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళి భాషల్లో రూపొందిస్తున్నారు. లైగర్ ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ సినిమా విడుదల కానుంది.

విడుదల తేదీ: మే 2022.

### ఆదిపురుష్

2022లో చాలా సినిమాలొస్తున్నాయి. ఎన్నో కథలు చూడబోతున్నాం. అయితే అన్ని సినిమాల కంటే విలక్షణంగా, కొత్తగా ఉండబోయే సినిమా మాత్రం ఆదిపురుష్. అవును... ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా ఓ మైథలాజికల్ ప్రాజెక్ట్. రామాయణ ఇతిహాసాన్ని ఇతివృత్తంగా చేసుకొని వస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇది. ఇందులో ప్రభాస్ శ్రీరాముడిగా కనిపించబోతున్నాడు. బహుశా 2022లో ఇంతకంటే స్పెషల్ మూవీ ఇంకోటి ఉండదేమో. మోషన్ క్యాప్చర్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా వస్తోంది.

ఆదిపురుష్ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం గ్రాఫిక్ వర్క్ నడుస్తోంది. ఈ సినిమాలో రావణాసురుడిగా సైఫ్ అలీఖాన్, సీతగా కృతిసనన్ కనిపించబోతున్నారు. ఓం రౌత్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ, ఈ తరం ప్రేక్షకులకు మరోసారి రామాయణాన్ని పరిచయం చేయబోతోంది. అది కూడా హైటెక్ హంగులతో. హాలీవుడ్ సినిమాకు తీసిపోని విధంగా ఇందులో విజువల్ ఎఫెక్ట్స్ ఉండబోతున్నాయి. ఈ మేరకు కేవలం గ్రాఫిక్స్ కోసమే భారీ బడ్జెట్ కేటాయించారు. టి-సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్, కృష్ణకుమార్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ప్రసాద్ సుతార్, రాజేష్ నాయర్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

విడుదల తేదీ: ఆగస్టు 11, 2022.




## గాడ్ ఫాదర్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 153వ సినిమా *గాడ్ ఫాదర్.* ఈ రీమేక్ సినిమాను మోహన్‌రాజా తెరకెక్కిస్తున్నాడు. కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిల్మ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమాపై లాంచింగ్ నుంచే అంచనాలు పెరిగిపోయాయి. *గాడ్ ఫాదర్* అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేసిన తర్వాత ఆ అంచనాలు మరింత పెరిగిపోయాయి. హై ఇంటెన్స్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా రాబోతోన్న ఈ సినిమాలో చిరంజీవి పవర్‌ఫుల్ రోల్‌లో, యాక్షన్ లుక్‌లో కనిపించబోతున్నారు.

మలయాళంలో సూపర్ హిట్టయిన లూసిఫర్ సినిమాకు రీమేక్‌గా తెరకెక్కుతోంది *గాడ్ ఫాదర్.* మెగాస్టార్ సినిమా అంటే అభిమానులకు ఎలాంటి అంచనాలుంటాయో తెలిసిన దర్శకుడిగా మోహన్ రాజా ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామాకు తగినన్ని మార్పు చేర్పులు చేశాడు. ఈ సినిమా కోసం సాంకేతిక పరంగా అత్యున్నతస్థాయి టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. నయనతార హీరోయిన్ గా నటించనుంది. సత్యదేవ్ ఓ కీలకపాత్రలో కనిపించబోతున్నాడు. తమన్ ఈ సినిమాకు బాణీలు అందించే పనిలో ఉన్నాడు.

విడుదల తేదీ: ఆగస్టు 2022.

## ది ఘోస్ట్

2022 మోస్ట్ ఎవెయిటింగ్ మూవీస్‌లో ది ఘోస్ట్ కూడా ఒకటి. కింగ్ నాగార్జున, గరుడవేగ ఫేమ్ ప్రవీణ్ సత్తారు కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ మూవీ ఇది. సినిమా ప్రకటించినప్పుడు ప్రేక్షకుల్లో ఎంత ఆసక్తి ఉందో, టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ రిలీజ్ చేసినప్పుడు ఆ ఆసక్తి రెట్టింపు అయింది. సినిమాలో నాగార్జున పాత్ర ఎలా ఉండబోతోందనే విషయాన్ని మోషన్ పోస్టర్‌లోనే చూపించారు. 'మీరు అతన్ని చంపలేరు... మీరు అతని నుండి పారిపోలేరు... మీరు అతనితో చర్చలు జరపలేరు... కేవలం మీరు దయకోసం మాత్రమే వేడుకోవచ్చు...' అనే లైన్స్‌తో విడుదల చేసిన మోషన్ పోస్టర్ ఇనిస్టెంట్‌గా హిట్టయింది.

శ్రీ వెంకటేశ్వర సినిమాస్, నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నారాయణ్ దాస్ నారంగ్, పుస్కర్ రామ్‌మోహన్‌రావు, శరత్‌మరార్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మెహ్రీన్ ఇందులో నాగ్ సరసన హీరోయిన్. గుల్ పనాగ్, అనిఖా సురేంద్రన్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

విడుదల తేదీ: ఆగస్టు 2022.

## ఏజెంట్

అక్కినేని అఖిల్‌ను ఫుల్ లెంగ్త్ యాక్షన్ హీరోగా ప్రజెంట్ చేస్తూ తెరకెక్కిస్తున్న సినిమా *ఏజెంట్.* విలక్షణమైన స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్న యంగ్ హీరో అఖిల్ అక్కినేని, ఈ సినిమాలో ఏజెంట్‌గా కనిపించబోతున్నాడు. దీనికోసం సిక్స్ ప్యాక్ సాధించాడు ఈ హీరో. హెయిర్ స్టయిల్ కూడా పూర్తిగా మార్చేసి రఫ్ లుక్‌లోకి మారిపోయాడు. సైరా ఫేమ్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రాబోతోంది *ఏజెంట్.* హీరోల్ని బెస్ట్ లుక్స్‌లో చూపించే సురేందర్ రెడ్డి... ఈ సినిమాలో అఖిల్ అక్కినేనిని డిఫరెంట్ డైమన్షన్‌లో ప్రజెంట్ చేయబోతున్నాడు.

స్టార్ రైటర్ వక్కంతం వంశీ ఈ సినిమాకు కథ అందించాడు. గతంలో సురేందర్ రెడ్డి, వక్కంతం కాంబినేషన్‌లో *రేసుగుర్రం, కిక్* లాంటి బ్లాక్ బస్టర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. మళ్లీ ఇన్నాళ్లకు ఈ ఇద్దరూ కలిసి ఏజెంట్ మూవీ కోసం వర్క్ చేస్తున్నారు. అఖిల్ కెరీర్‌లో అయిదో సినిమా ఇది. స్పై థ్రిల్లర్‌గా తెర కెక్కుతోన్న ఈ మూవీలో అఖిల్ సరసన సాక్షి వైద్య హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

విడుదల తేదీ: దసరా 2022.



UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

668 LUXURY APARTMENTS

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVEETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io